తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 18, నవంబర్ 2022 16 పేజీలు




2లో...

## తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పాలన

కేంద్ర బొగ్గుగనుల శాఖ సహాయ మంత్రి ప్రహ్లాద్ జోషి

# అమ్మకు.. కడుపుకోత

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** అమ్మలకు కడుపుకోతలు తప్పడం లేదు. సాధారణ ప్రసవాలకే అధిక ప్రాధాన్యతను డాక్టర్లకు ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యాలకు ప్రభుత్వం పదేపదే చెబుతోంది. అయినా ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యాలు వీటిని పెడచెవిన పెడుతున్నాయి. గతంలో 20 సంవత్సరాల క్రితం ఇవే ప్రైవేటు హాస్పిటల్‌లో 80 శాతం వరకు సాధారణ కాన్పులే చేసేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి ప్రైవేటు ఆసుపత్రిలో కనిపించడం లేదు.



### ప్రైవేటు దవాఖానాల్లో శస్త్ర చికిత్సతో అధిక కాన్పులు

కాసుల కోసమే ప్రైవేటులో ఎడాపెడా అమ్మలకు కోతలు కోసేస్తున్నారు. సర్కారుతో పోల్చుకుంటే ప్రైవేటులో సౌకర్యాలు కాస్త మెరుగ్గానే ఉంటాయి. అయినా ప్రైవేటు హాస్పిటల్స్ 'సి' సెక్షన్ ఆపరేషన్ల వైపే మొగ్గు చూపుతున్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో వైద్యులతో సమావేశాలు నిర్వహించి సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని అధికారులు ఆదేశాలు ఇస్తున్నా ఫలితం మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. అవసరం లేకున్నా అమ్మలకు 'సి' సెక్షన్ ఆపరేషన్లు చేయడం ద్వారా తల్లి బిడ్డా ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం పలు ఆదేశాలు జారీ చేసింది. మొదటి కాన్పు ఖచ్చితంగా ప్రభుత్వ ఆసుపత్రులలో జరగాలని ఒకవేళ ప్రైవేటు హాస్పిటల్‌కి వెళ్తే తప్పకుండా సాధారణ ప్రసవం చేయాలి. ఈ విషయమై ప్రతినెలా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని



### రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను..
# లాక్కుంటున్న కేంద్రం

**తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి**

నాగార్జునసాగర్, నవంబర్ 17 ప్రభాతవార్త:

రాజ్యాంగ పరమైన పలు వ్యవస్థలను కేంద్రం నిర్వీర్యం చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వాలపైన కక్ష్య సాధింపు చర్యలను కేంద్ర ప్రభుత్వం చేస్తుందని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది






వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో

## అక్రమ వసూళ్లు

రైతులపై అదనపు భారం



నాగారం, ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఎలాంటి సమస్యలు రావొద్దనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం

## బదిలీ చేయక తప్పదు

లేకపోతే ఆ వెదవ వెంట పడుతున్నాడు

వైరల్‌గా డిఈవో ఆడియో

తప్పు చేసినా వారికి సపోర్ట్ చేస్తూ ఆడియో

ప్రజాప్రతినిదిని వెధవ అంటూ డిఈవో ఆడియో

రాత్రి మాట్లాడతా అంటూ కట్ చేసిన స్పెషల్ ఆఫీసర్

# నేడు మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమాణ స్వీకారం

తిరుమలగిరి నవంబర్ 17 ప్రభాతవార్త

తిరుమలగిరి మార్కెట్ రెండవ మహిళా చైర్మన్‌గా కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, పాలక వర్గం నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తెలంగాణ ఏర్పాటు నుండి తిరుమలగిరి మార్కెట్ మొట్ట మొదటి చైర్మన్‌గా పాశం విజయ మహిళ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు.



ఇప్పుడు రెండవ మహిళ మార్కెట్ చైర్మన్‌గా కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ పదవిలో ఆశీనులు కానున్నారు. స్రవంతి భర్త కొమ్మినేని సతీష్‌కుమార్ రాజకీయాలలో ఉంటూ గతంలో మండల పరిషత్ అధ్యక్షునిగా 2014 నుండి 2019 వరకు పని చేశారు. అందరికీ అందుబాటులో ఉంటూ వివాద రహితుడిగా పేరు సంపాదించారు. ఇపుడు మార్కెట్ చైర్మన్‌గా స్రవంతి




## నేడు మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమాణ స్వీకారం

(మొదటి పేజీ తరువాయి..)

కూడా అందరికీ అందుబాటులో ఉంటూ రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతులు కోరుకుంటున్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ రెండవసారి ఎన్నికలలో కొమ్మినేని సతీష్‌కుమార్ తనదైన శైలితో ప్రచారంలో పాల్గొని ఓటర్లను ఆకట్టుకొని కిశోర్‌కుమార్ గెలుపునకు కృషి చేశారు. ఎమ్మెల్యే గెలవగానే మార్కెట్ చైర్మన్‌గా మూల అశోక్‌రెడ్డి నియమితులయ్యారు. సతీష్‌కుమార్‌కు ఎలాంటి పదవి లేకున్నా టిఆర్ఎస్ పార్టీలో పని చేసుకుంటూ పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో తిరుమలగిరి మార్కెట్ చైర్మన్ బిసి మహిళ రిజర్వేషన్ కావడంతో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గుర్తించి సతీష్ భార్య అయిన స్రవంతికి మార్కెట్ చైర్మన్‌గా, యానాల రాంరెడ్డి వైస్ చైర్మన్‌గానియమితులు కావడానికి కృషి చేశారు. వీరి పాలకవర్గం అందరు నేడు ప్రమాణస్వీకారం చేసి పదవీ బాధ్యతలుచేపట్టనున్నారు.

### నేడు మంత్రి, ఎమ్మెల్యే రాక

తిరుమలగిరి మండలకేంద్రంలో మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతి ప్రమాణ స్వీకారోత్స వానికి జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్ హాజరవుతున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో యదేచ్ఛగా అక్రమ వసూళ్ల దందా

(మొదటి పేజీ తరువాయి..)

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. కొనుగోలు కేంద్రాలను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించింది. మండలంలోని కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు సమస్యలు కేంద్రాలుగా మారగా, మరికొన్ని కేంద్రాల్లో పలు రకాలుగా అక్రమ డబ్బుల వసూళ్ల దందా యదేచ్ఛగా కొనసాగుతుంది. కొన్ని ధాన్యం కేంద్రాల్లో లారీల కోసం ప్రత్యేకంగా డబ్బులను వసూలు చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. అక్రమంగా మామూళ్లు వసూలు చేస్తున్నట్లు అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఉన్న మండల అధికారులు మాత్రం ఆ ఆదేశాలను పట్టించుకోవడంలేదు. . వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించడంతో కూడా అధికారులు విఫలమ య్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని..అధికారుల తీరు మాత్రం ప్రభుత్వ లక్ష్యం నీరుగారేలా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులతోపాటు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ధాన్యంగా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వరి ధాన్యం కేంద్రాల్లో కొనసాగుతున్న అక్రమ వసూళ్లపై సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# బదిలీ చేయక తప్పదు

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

జిల్లా విద్య శాఖ అధికారి ఆడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ట్రాన్స్‌ఫర్ చేయక తప్పదని ఆ వెధవ నీవెంట పడుతున్నడంటూ తప్పుచేసిన స్పెషల్ ఆఫీసర్‌తో ఫోన్‌లో మాట్లాడిన సంభాషణ ఇప్పుడు జిల్లా విద్యా శాఖలో చర్చమహనియంగా మారింది. జాజిరెడ్డిగూడెం కేజీవీబీ లో స్పెషల్ ఆఫీసర్‌గా పనిచేసిన పుష్పాలత ఏడాది క్రితం తాను పనిచేస్తున్న సమయంలో పుష్పాలత స్క్రాప్ అమ్ముకొని అక్రమాలకు పాల్పడడంతో స్థానిక ప్రజాప్రతినిధి(జెడ్పిటిసి) స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. దీనితో ఆమెను ఇమాంపేట కేజీవీబీ కి ట్రాన్స్ఫర్ చేస్తున్న అంటూ డీఈవో అశోక్ ఆమెతో ఫోన్‌లో మాట్లాడారు. కలెక్టర్ గారి పక్కనే ఉన్న అని ట్రాన్స్ఫర్ చేయకపోతే ఆ వెధవ(జడ్పిటిసి) ఊరుకోవడం లేదని దగ్గరలోనే ట్రాన్స్ఫర్ చేస్తా అని ఆమె చెప్పారు. అంతేకాకుండా నీకు మా సపోర్ట్ ఉంటుందని ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆమెకు హామీ ఇచ్చారు. దీనితో ఆమె డీఈవోకి కృతజ్ఞతలు చెప్పి రాత్రి మాట్లాడతా అంటూ కాల్ కట్ చేయడంతో ఇప్పుడు డిఇఒ అశోక్ తీరు వివాదస్పదంగా మారింది. తప్పిచేసిన స్పెషల్ ఆఫీసర్ పై శిక్షించకుండా నేను సపోర్ట్‌గా ఉండడమేంటని ప్రశ్నిస్తున్నారు. ఒక ప్రజా ప్రతినిధికి కూడా వెధవ అని అనడం పట్ల కొంతమంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అప్పుడే ఆమె పై వేటు పడితే ఇమాంపేట స్కూల్లో లక్షల విలువ చేసే మట్టి అమ్ముకాలు చేయకుండా అడ్డుకునే అవకాశాలు ఉండేవని, ఇప్పుడు సస్పెండ్ చేస్తే ఏమి లాభం అంటూ ప్రశ్నిస్తున్నారు.

# శిలా ఫలకాలకే పరిమితం

### చోద్యం చూస్తున్న అధికారులు

గుండాల, నవంబర్ 17 ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే అనేక సంక్షేమ అభివృద్ధి పనులు కేటాయిస్తున్నా అధికారులు అలసత్వంతో అనేక పనులు శిలా ఫలకాలకే పరిమితమవుతున్నాయి. గూడులేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించాలనే బృహత్కర లక్ష్యంతో స్థానిక ఎమ్మెల్యే జూన్ 25, 2018న గుండాల మండల కేంద్రంలో రూ.201.60 లక్షలు కేటాయించిన పనులకు శంకుస్థాపన చేశారు. నాలుగేళ్ళు గడిచిపోతున్నా డబుల్ బెడ్‌రూం నిర్మాణాలు శిలా ఫలకాలకే పరిమితం కావడంతో గూడులేని నిరుపేదలు గుడిసెల్లో జీవనం గడుపుతూ కాలం వెల్లదీస్తున్నారు. ఇదిలా ఉండగా 29 జూన్ 2019న మండల కేంద్రంలో షెడ్యూల్డ్ కులాల సామూహిక భవనం నిర్మాణం కోసం మంజూరైన రూ.25 లక్షల పనులకు మంత్రి జగదీశ్వర్‌రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ముచ్చటగా మూడేళ్ళు గడిచిపోతున్నా అంగులం పని ముందుకు జరిగిన దాఖలాలు కనిపించడం లేదు. ఈ ప్రాంత





అభివృద్ధి స్థానిక ఎమ్మెల్యే కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా అధికారుల అలసత్వంతో అనేక సంక్షేమ అభివృద్ధి పనులు శిలా ఫలకాలకే పరిమితమవుతున్నాయి. ఇదిలా ఉండగా గ్రామీణ ప్రాంతాల్లో పక్కా సిసి రోడ్లు నిర్మించాలని, ప్రతీ గ్రామానికి ఎమ్మెల్యే రూ.25 లక్షల చొప్పున నిధులు కేటాయిస్తే మండలంలోని తుర్కలాషపురం, పెద్దపడిశాలతో పాటు మరికొన్ని గ్రామాల్లో సదరు పనులు సైతం గత ఆరు మాసాలుగా ప్రారంభానికి నోచుకోక శంకుస్థాపనలకే పరిమితమయ్యాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోట్లాది రూపాయలతో ఏర్పాటు చేసిన శిలా ఫలకలకు మోక్షం కలిగించేలా అభివృద్ధి పనులను సకాలంలో ప్రారంభించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.హరిశ్చంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





## తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పాలన

### కేంద్ర బొగ్గుగనుల శాఖ సహాయ మంత్రి ప్రహ్లాద్ జోషి

భువనగిరి, నవంబర్ 17 ప్రభాతవార్త :

కేంద్రంలో అవినీతిరహిత పాలన ఉంటే తెలంగాణ రాష్ట్రంలో అవితిని పాలన కొనసాగుతోందని కేంద్ర బొగ్గుగనుల శాఖ సహాయ మంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. గురువారం స్థానిక వివేరా కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రైవేటైజేషన్ చేస్తుందని అబద్దాలు చెప్పి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో లోక్‌సభ పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. లక్ష్మీనర్సింహస్వామి దృష్ట సంహారానికి అవతరించారని లక్ష్మీనర్సింహస్వామి ఆశీర్వాదం తీసుకుని తెలంగాణలో అవినీతి అబద్దాల పాలన నిర్మూలణకై పోరాటం ప్రారంభించామన్నారు. కోవిడ్ తర్వాత ప్రపంచంలో అన్ని ముఖ్య దేశాలు ఆర్థికంగా వెనుకబడితే భారత్ మాత్రం ఆర్థికంగా ముందుకు పోతుందన్నారు. సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎక్కువ అని ఏ నిర్ణయం తీసుకున్నా ప్రభుత్వమే తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ఏ టెండర్ అయినా గ్లోబల్ టెండర్ ద్వారా పనులు నిర్వహిస్తు ఒదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నామినేషన్ పద్ధతిలో పనులు కేటాయిస్తుందని, హెచ్‌సిసిఎల్‌కు మూడు కోల్ మైన్‌లు 2015లో కుటాయిస్తే రెండు మైన్‌లను కేంద్రానికి తిరిగి ఇచ్చేసి కేసిఆర్ అబద్దాలు చెప్పి కంపెనీ తయారు చేసుకున్నాడని, అవినీతి అబద్దాల్లో కెసిఆర్ దిట్ట అని కెసిఆర్, కెటిఆర్ పేర్లను జెటిఆర్‌గా మార్చుకుంటే బాగుండేదని అన్నారు. అబద్దాల ప్రచారం మానుకోవాలని, కెసిఆర్ రాజకీయ భవిష్యత్ ముగిసే సమయం దగ్గరలో ఉందని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రమేందర్‌రెడ్డి, మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శులు సంకినేని వెంకటేశ్వర్‌రావు, కాసం వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు పొత్తంశెట్టి రవీందర్, పాశం బాస్కర్, దాసరి మల్లేశం, జిల్లా ఇంచార్జ్ నందకుమార్ యాదవ్, రాష్ట్ర నాయకులు జిట్ట బాలకృష్ణారెడ్డి, బందారపు లింగస్వామి, చందా మహేందర్ గుప్త, డిఎల్ఎన్ గౌడ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను లాక్కుంటున్న కేంద్రం

(మొదటి పేజీ తరువాయి..)

ఫెడరల్ వ్యవస్థకు మంచిది కాదన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఐటి శాఖను ఉపయోగించి కక్షసాధింపు చర్యలకు పాల్పడిందని మొన్న రామగుండంలో ప్రధానమంత్రి మోడి రాష్ట్ర ప్రభుత్వాన్ని బెదిరింపు ధోరణితో మాట్లాడారు. ఆయన దేశానికి మొత్తం ప్రధాన మంత్రి కేవలం కొన్ని రాష్ట్రాలపై మమకారం చూపడం కరెక్ట్ కాదు గుజరాల్‌తో ఆప్ అభ్యర్థిని కిడ్నాప్ చేసి పోలీసుల సహకారంతో ఆ అభ్యర్థితో విత్ డ్రా చేయించడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను, అధికారాలను లాక్కొవాలి అనే కుట్రపూరిత ఆలోచనలను కేంద్రం మానుకోవాలన్నారు.

## అమ్మకు కడుపుకోత

(మొదటి పేజీ తరువాయి..)

చెబుతున్నారు. కొందరు వైద్యులు, ప్రభుత్వ హాస్పిటల్స్ యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. సాధారణ కాన్పుకే ప్రాధాన్యత ఇవ్వాలి : ప్రైవేటు హాస్పిటల్స్ ధనార్జనే కాకుండా ప్రజల ప్రాణాలను సైతం పట్టించుకోవాల్సిన బాధ్యత వైద్యులపై ఉంది. మొదటిది తప్పనిసరిగా సాధారణ కాన్పు చేయడానికి వైద్యులు ప్రయత్నించాలి. అత్యవసరమైతేనే ఆపరేషన్ చేయాలి. అలాగే ప్రైవేటులో 70 శాతం వరకు సాధారణ ప్రసవాలు ఉండాలి. కానీ ప్రైవేటు హాస్పిటల్స్ అందుకు భిన్నంగా 86 శాతంగా శస్త్ర చికిత్సలు చేస్తున్నారు.

## ఆరుకు చేరిన ప్రమాద మృతుల సంఖ్య

మునగాల, నవంబర్ 17 ప్రభాతవార్త

ఈ నెల 12వ తేదీ మండల కేంద్రంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై గల పెట్రోల్ బంక్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా గాయపడిన 15 మందిలో ఒకరైన తంగెళ్ల సుశీల(55) గురువారం ఖమ్మం వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ బాలునాయక్ తెలిపారు. సుశీల నేత్రదానం చేయడం పట్ల పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# మొక్కుబడిగా ప్రారంభించిన ప్రభుత్వ ఆసుపత్రి

మర్రిగూడ, నవంబర్ 17 ప్రభాతవార్త





మునుగోడు ఉప ఎన్నికలతో మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిని అధికారులు గురువారం మొక్కుబడిగా ప్రారంభించారు. ఐదు సంవత్సరాల క్రితం శంఖుస్థాపన చేసి పూర్తి చేసిన ప్రభుత్వ ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరినప్పటికీ ఇప్పటి వరకు ప్రారంభించలేదు. ఉప ఎన్నికల పుణ్యమా అని అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు హడావిడిగా భవనాన్ని అనధికారంగా ప్రారంభించారే తప్ప సరిపడా సిబ్బందిని ఇప్పటి వరకు నియమించలేదు. నాబార్డు నిధులు రూ. 5 కోట్లతో చేపట్టిన ఈ భవనాన్ని ప్రజల ఆరోగ్య సమస్యలను తీర్చేందుకు ఇప్పటి వరకు కూడా అధికార యంత్రాంగానికి అవసర పడలేదు. డిస్ట్రిక్టు సివిల్ హాస్పిటల్ పరిధిలో ఉన్న వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి భవనాని న్ర ప్రారంభించి నప్పటి నుండి డిఎంహెచ్‌వో పరిధిలో ఉన్న గత ప్రాథమికోన్నత వైద్యశాల సిబ్బందిని అందులోకి మార్చారే తప్ప నూతన సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి భవనం ప్రారంభించిన అనంతరం ప్రాథమికోన్నత ఆసుపత్రి విధి నిర్వహణ లేక మూతపడింది. ఇంచు మించు అందులో ఉన్న 35 మంది సిబ్బంది నూతన భవనంలోకి విధులు నిర్వహించడానికి మార్చారే తప్ప ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదు. అంటే ప్రాథమికోన్నత ఆసుపత్రిని మరో ప్రాంతానికి మండలానికి అదనపు ఆసుపత్రిగా తరలించి సిబ్బందిని నియమించాలి. కాగా హడావిడిగా ఎన్నికల సందర్భంగా అధికార యంత్రాంగం, మండల ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ప్రస్తుతం ప్రాథమికోన్నత ఆసుపత్రి సిబ్బంది, వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో పని చేయడంపై త్రిశంకు స్వర్గంలా తలపిస్తుందని సిబ్బంది వాపోతున్నారు. నిధులు ఒక చోట నుండి విధులు మరొక చోటుకి మార్చడం ప్రభుత్వ ఉన్నతాధికారులకు సమంజసం కాదని మండల నాయకులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు వైద్య విధాన పరిషత్ ఆసుపత్రికి ఒక ఆప్త మాలజిస్టు ఆశా జ్యోతి, చర్మ వ్యాధి నిపుణులు అరుణ, ముగ్గురు ఏఎన్ఎంలను డిప్యుటేషన్‌పై ఏర్పాటు చేయడం పట్ల ప్రభుత్వ పరిపాలన వ్యవస్థకు అద్దం పడుతుంది. తక్షణం ప్రాథమికోన్నత ఆసుపత్రి, సిబ్బందిని తరలించి వైద్య విధాన పరిషత్ ఆసుపత్రికి నూతన సిబ్బందిని భారీ స్థాయిలో ఏర్పాటు చేయాలని మండల ప్రజలు, రోగులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కల్వకుంట్ల గ్రామ నాయకులు

మునుగోడు, నవంబర్ 17 ప్రభాతవార్త



మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గురువారం మండల పరిధిలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన టిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ నాయకులు హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారబోయిన నరసింహ, బొందు అంజయ్య, సింగపంగ గౌరయ్య, పగిళ్ల అంజయ్య, యాదయ్య, బొందు సుందరయ్య, అయితగోని యాదయ్య, అశోక్, యాదయ్య, యాదగిరిరెడ్డి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ కళాకారులకు పెన్షన్లు మంజూరు చేయాలి

చండూరు రూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత ఆరు నెలలుగా వృద్ధ కళాకారులకు ఫించన్లు అందక అర్ధాకలితో అలమటిస్తున్నారని గ్రామీణ మండల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఏలే సత్తయ్య, బావండ్ల కొండయ్యలు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ కేవలం పెన్షన్లపై ఆధారపడి జీవిస్తున్నామని, గత ఆరు నెలలుగా పెన్షన్లు రాకపోవడంతో వివిధ ఆరోగ్య సమస్యలతో భాదపడుతూ మందులకు డబ్బులు లేక తీవ్ర అనారోగ్యంతో అల్లాడుతున్నారని తెలియజేశారు. ఈ విషయమై ఈ నెలలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన మంత్రులకు వినతిపత్రాలు అందజేసినా స్పందన లేదని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి మా కళాకారులకు పెన్షన్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడిగా దోటి వెంకన్న ఎంపిక

చండూరు టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త

ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన దోటి వెంకన్నను కొండమల్లేపల్లిలో జరిగిన ఆ సంఘం జిల్లా పదవ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలో కార్మికుల సమస్యల గురించి పలు తీర్మానాలను ఆమోదించడం జరిగిందన్నారు. హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించి భీమా సౌకర్యం కల్పించి పెన్షన్ ఇవ్వాలని, అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాలని, 50 ఏళ్లు దాటిన భవన నిర్మాణ కార్మికులకు రూ. 5 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. తన ఎన్నికకు సహకరించిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ఉజ్జిని రత్నాకర్‌రావు, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, పల్లా దేవేందర్‌రెడ్డి, నలుపరాజు సతీష్‌కుమార్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధమ చికిత్స కిట్‌ల అందజేత

శాలిగౌరారం, నవంబర్ 17 ప్రభాతవార్త



స్థానిక మార్కెట్ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శాలిగౌరారం లయన్స్ క్లబ్ ప్రతినిధులు గురువారం ఉచితంగా ప్రధమ చికిత్స కిట్‌లను అందజేశారు. ఆరోగ్యం, పౌష్టికాహారం, క్రమశిక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో తిరుమల రాయినిగూడెంలో ప్రజలకు షుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుడిగె శ్రీనివాసులు, దునక వెంకన్న, సర్పంచ్ గౌర వీరయ్య, సింగిల్‌విండో చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, శేఖర్‌బాబు, వేణుగోపాల్‌రెడ్డి, సోమనర్సయ్య, జగదీష బాబు, బచ్చు ఆంజనేయులు, దామెర్ల శ్రీనివాస్, గుండ్ల రామడుగు వెంకట్రామ శర్మ, రామ్మూర్తి, మురారిశెట్టి కరుణాకర్ పాల్గొన్నారు.

## మరియమ్మ మృతి పార్టీకి తీరని లోటు

కేతేపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని కొండకిందిగూడెం గ్రామానికి చెందిన సిపిఎం మండల నాయకులు ఆదిమళ్ల సుధీర్ మాతృమూర్తి మరియమ్మ మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. ఆమె మృతికి సంతాపం తెలిపి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బోళ్ల నర్సింహారెడ్డి, బొజ్జ చిన్న వెంకులు, చింతపల్లి లూర్దు మారయ్య, ఏళ్ల అశోక్‌రెడ్డి, పాల్వాయి కేశవులు, అల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

కేతేపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త



మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామానికి చెందిన నున్న జానయ్య ఇటీవల మృతి చెందడంతో గురువారం బిజెపి రాష్ట్ర నాయకులు చేపూరు రవీందర్ భాదిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం భాదిత కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైల నర్సింహ, అయితగోని అనిత, చెరుకు రోశయ్య, జానయ్య, రాచకొండ గోపి, వెంకట్, వేణుగోపాల్‌రెడ్డి, జటంగి సైదులు, విజయలక్ష్మి, నరేష్, కరుణాకర్, మల్లెబోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువులను పట్టుకున్న పోలీసులు

నిడమనూరు, నవంబర్ 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హనుమాన్ జంక్షన్ నుండి హైద్రాబాద్‌కు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న 15 దూడలు, 47 ఆవులతో ఉన్న వాహనాన్ని గురువారం మండల పోలీసులు పట్టుకున్నారు. మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారు కోట మైసమ్మ ఆర్చి వద్ద ఎఎస్ఐ పరమేష్ తన సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తుండగా చందంపేటకు చెందిన కేతావత్ పత్య, హైద్రాబాద్‌కు చెందిన రమావత్ నరేందర్, హనుమాన్ జంక్షన్‌కు చెందిన బుజ్జి, మహ్మద్ యూసుఫ్‌లపై కేసు నమోదు చేసి అట్టి లేగ దూడలను, గేదెలను సంరక్షణ నిమిత్తం గురునానక్ గోశాల నాగర్‌కర్నూలు జిల్లాకు తరలించినట్లు ఆయన తెలిపారు.

## డిండి గురుకుల పాఠశాల తనిఖీ

డిండి, నవంబర్ 17 ప్రభాతవార్త



స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను గురువారం తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో మౌలిక వసతులు, విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాలను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాల పరిశుభ్రతను పరిశీలించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ, బోధన సిబ్బంది, పిఇటిలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

నాంపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరమని ఎంపిపి ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామానికి చెందిన వేముల జంగయ్యకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ. 60 వేల చెక్కును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునగాల సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కడారి శ్రీశైలం, గజ్జెల యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు సన్మానం

కనగల్, నవంబర్ 17 ప్రభాతవార్త



జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని వార్త పత్రికలో పనిచేస్తున్న నర్సింహ, చంద్రశేఖర్‌రెడ్డిలను జయమైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూరెల ప్రభాకర్, జోగు మల్లిఖార్జున్, షేక్ సుల్తానా, దుబ్బ దేవేందర్, శేఖర్‌రెడ్డి, ఆదిమళ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## 19న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

మర్రిగూడ, నవంబర్ 17 ప్రభాతవార్త

ఈ నెల 19న మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు.

## సిసి రోడ్లను నాణ్యతతో నిర్మించాలి

**జడ్పీటిసి బలరామ్**

కట్టంగూర్, నవంబర్ 17 ప్రభాతవార్త



గ్రామాల్లో నిర్మించే సిసి రోడ్లను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని దుగినవెల్లిలో ఎస్‌డిఎఫ్ నిధులతో నిర్మించే సిసి రోడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఎడుకోండలు,వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, ఎంపిటిసి మల్లేబోయిన శ్రీలతకృష్ణ,సర్పంచి వనం సైదమ్మ దుర్గయ్య,పురకరం కోండల్ మల్లేబోయిన శీను,నిమ్మనగోటి రమేష్ మండల నాయకులు పులిగిల్ల వెంకన్న, పోతరాజు నాగేష్ పాల్గొన్నారు.

## సకాలంలో నర్సరీలను ఏర్పాటుచేయాలి

కట్టంగూర్, నవంబర్ 17 ప్రభాతవార్త



2022-23సంవత్సరానికి తెలంగాణ హరితహారానికి మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో నర్సరీలను పెంచబోయే స్థలాలను గురువారం ఎంపిడిఓ పోరెండ్ల సునీత సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మండలం లోని మల్లారం, బొల్లేపల్లి పంచాయతీలను సందర్శించి పంచాయతీ కార్యదర్శులకు,ఎఫ్ఎలకు తగు సలహాలను, సూచనలను అందిం చారు. మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో స్థలాలను ఎంపిక చేయడంతోపాటు శుభ్రం చేయడం, ఎర్రమట్టి, ఎరువు, తోలకం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ మహ్మద్ ఆథర్‌ఫర్వేజ్, ఎపిఓ కడియం రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడి పూజ

మిర్యాలగూడ క్రైం, నవంబర్ 17 ప్రభాతవార్త



పట్టణంలోని అశోక్‌నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం మహాపడి పూజా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీక బహుళ నవమి వృశ్చిక సంక్రమణాన్ని పురస్కరించుకొని అలయ కమిటి శాశ్వత చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు అధ్వర్యంలో ఏరాప్టు చేసిన పడి పూజలకు పెద్ద సంఖ్యలో మాలదారులు, భక్తులు హాజరయ్యారు. స్వామి వారి ఉత్సవ మూర్తికి ప్రత్యేక అభిషేక పూజలు చేసి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైలేరియా నివారణకు కిట్ల పంపిణీ

డిండి, నవంబర్ 17 ప్రభాతవార్త



మండలంలోని ఖానాపూర్‌లో ఫైలేరియా నివారణకు కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారికి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వ్యాధిగ్రాస్తులకు ఫైలేరియా కిట్‌లను గురించి వివరించారు. ఇందులో ఐదు రకాల వస్తువులు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో డిఎంఓ దుర్గయ్య, డిండి మండల వైద్యాధికారి డాక్టర్ రఘురామ్‌నాయక్, సర్పంచి విజయేందర్‌రెడ్డి, ఎం.ఏ.ఖలీమ్, సిహెచ్ శ్రీను, సలోమీ, ఆశావర్కర్లు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఓటర్ల జాబితా

నల్లగొండ కలెక్టరేట్, నవంబర్ 16 ప్రభాతవార్త

భారత ఎన్నికల సంఘం 2023 సంవత్సరానికి గాను ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఈ నెల 9 నుంచి ప్రారంభించిందని నల్గొండ ఆర్డిఓ జయ చంద్రరెడ్డి తెలిపారు. డిసెంబర్ 8వ తేదీవరకు ఈ ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం ఉంటుందని, కావున నల్గొండ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఓటు హక్కు లేని వారు ఓటరుగా నమోదు అవ్వడానికి సంబంధిత బిఎల్ఓ కు ఫామ్ 6 ఇచ్చి , ఓటరుగా నమోదు కావాల్సిందిగా ఆయన కోరారు.భారత ఎన్నికల సంఘం యొక్క అధికారిక వెబ్సైట్ అయిన నేషనల్ ఓటర్ సర్వీస్ పోర్టల్ (ఎన్‌విఎస్‌పి) ద్వారా కూడా ఆన్లైన్ ద్వారా ఇంటి నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు అని ఆయన సూచిం చారు. నల్లగొండలో నివాసం ఉండి, భారతీయ పౌరులై, 2023 జనవరి ఒకటో తారీకు నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులందరూ కొత్తగా ఓటరు నమోదు కావడానికి అర్హులని, కావున వారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని భారత ప్రజాస్వామ్య జీవన స్రవంతిలో భాగం కావాలని కోరారు. నవంబర్ 26,27తేదీలలో అలాగే డిసెంబర్ నెల 3,4 తేదీలలో బిఎల్వోలు ఓటర్ జాబితా నమోదు కోసం ఆయా పోలింగ్ స్టేషన్‌లలో ఉదయం 10గంటల నుంచి అందుబాటులో ఉంటారని ఆయన తెలియ జేశారు. రెండు లక్షల ఇరవై రెండువేల వంద (2,22,100)మంది ఓటర్లతో నల్గొండ నియోజక వర్గ ముసాయిదా ఓటర్ల జాబితాను ఈ నెల నవంబర్ 9 నాడు ప్రచురించామని, తుది ఓటర్ జాబితాను భారత ఎన్నికల సంఘం 2023 జనవరి ఐదున ప్రకటిస్తుందని, కావున తుది ఓటర్ జాబితాలో ఓటరుగా నమోదు కావాలని ఆయన సూచించారు. ఆయన ఈరోజు పలు పోలింగ్ స్టేషన్ లలో బిఎల్ఓల పనితీరు ను, అలాగే ఆధార్ అనుసంధానం పై స్వయంగా పరిశీలించారు.

## భారీగా పట్టుబడిన కల్తీ కల్లు తయారు చేసే క్లోరల్ హైడ్రేట్ మందు

**పోలీసుల అదుపులో నిందితుడు**
**కారును సీజ్ చేసిన పోలీసులు**

నకిరేకల్, నవంబర్ 17 ప్రభాతవార్త



నల్గొండ జిల్లా కట్టంగూరు మండల కేంద్రంలోని నల్గొండ ఎక్స్ రోడ్డు వద్ద కల్తీ కల్లు తయారు చేసే క్లోరల్ హైడ్రేట్ మందును ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలలో పట్టుకున్నారు. నకిరేకల్ ఎక్సైజ్ సీఐ టి.శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు ఎన్ఫోర్స్మెంట్ టీం కట్టంగూర్‌లో సోదాలు నిర్వహించగా అక్రమంగా నిషేధిత కల్తీ కల్లుకు తయారికి వాడే క్లోరల్ హైడ్రేట్ మందును రవాణా జరుగు చుండగా పట్టుకున్నామని తెలిపారు. కట్టంగూరులో సూర్యాపేట జిల్లా రాయిని గూడెంకు చెందిన వేలుగూరి వీరయ్య అనే వ్యక్తి టాటాక్రూజర్ టిఎస్ 29పి 1377 కారులో నాలుగు బస్తాలు ఒక్కో బస్తా సుమారుగా 30 కిలోలు మొత్తం 120 కిలోలు రవాణా చేయుచు కారుతో సహా పట్టుబడినాడు. పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు రిమాండ్‌కు తరలించామని కారును సీజ్ చేశామని తెలిపారు. పట్టుబడిన వ్యక్తి నకిరేకల్ చుట్టు పక్కల ప్రాంతంలో వలస వెళ్లే కల్లుగీత కార్మికులకు సరఫరా చేస్తున్నాడని సీఐ తెలి పారు. ఈ విధంగా నిషేధిత కల్తీ కల్లు తయారికి వాడే మందులు వాడినా, అమ్మకాలు జరిపినా కేసులు నమోదు చేస్తామని,తగిన ఇన్ఫర్మేషన్ ఉన్నచో మాకు తెలుపగలరని తెలిపినారు. కల్లు అమ్మకాలు జరిగే సీజన్ ప్రారంభమైన వేల ఇట్టి కల్తీ మందులపై ఎన్ఫోర్స్మెంట్ టీం నిరంతర నిఘా ఉంటుందని తెలిపారు.ఈ దాడుల్లో కట్టంగూర్ ఎక్సైజ్ ఎస్సై ఇ.రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల మనోవికాసానికి పర్వత అధిరోహణ ఎంతో మేలు

**జిల్లా వెనుకబడినతరగతుల అభివృద్ధి అధికారి పుష్పలత**

నల్లగొండ కలెక్టరేట్, నవంబర్ 17 ప్రభాతవార్త

కమీషనర్ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, తెలంగాణ, హైద్రాబాద్ గారి ఆదేశానుసారము నల్లగొండ జిల్లాలోని (45) బిసి, వసతి గృహముల నుండి (100) మంది విద్యార్థులు బువనగిరి కోట పర్వత అధిరోహణ చేయుటకు గురువారం ఉదయం స్థానిక ఎన్.జి కళాశాల నుండి బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వెనుకబడిన తరగతులు అభివృద్ధి అధికారి ఎ.పుష్పలత ప్రారంభించి మాట్లాడుతూ ఇటువంటి కార్యాక్రమాలు విద్యార్థుల యొక్క మనో వికాసానికి, శారీరక దారుఢ్యనికి ఎంతోగాను ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రములోనే మొదటిసారిగా బిసి సంక్షేమ శాఖ వసతి గృహ విద్యార్థులకు ఇటువంటి అవకాశమును కల్పించడము జరిగిందని అదేవిధముగా విద్యార్థులు కూడా ఈ కార్యాక్రమాము పట్ల ఎంతో ఉత్సాహాన్ని మరియు ఆనందము వ్యక్తము చేయడము జరిగినది. ఈ కార్యాక్రమములో, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారులైన జి.ఆర్.కృష్ణవేణి, కె.చంద్రారెడ్డి,వసతి గృహ సంక్షేమాధికారులు ఎ.రామకృష్ణ రెడ్డి, శ్రీనుకుమార్, సంజీవయ్య, భాగ్యలక్ష్మి, మంగమ్మ, లక్ష్మీ యాదమ్మ పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించాలి

కొండమల్లేపల్లి,నవంబర్ 17 ప్రభాతవార్త



రాయడం, లెక్కలు చేయడం, చదవడం లాంటి ప్రాథమిక సామర్థ్యాలను విద్యార్థుల్లో పెంపొందించాలని నోడల్ అధికారి మంథ సత్యనారయణ పేర్కొన్నారు. గురువారం ఎఫ్ ఎల్ఎన్ లో భాగంగా మండల పరిధిలోని చింతకుంట్ల కాంప్లెక్స్ పరిధిలోని పెండ్లిపాకల గుడితండా, చేన్నంనేనిపల్లి, రమావత్ తండా, ఫకీర్పూర్ లోని ప్రాథమిక పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశాల్లో భాగంగా తనిఖీలు చేసి విద్యార్థులను ప్రాథమిక సామార్థ్యాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థుల విద్యార్థుల ప్రగతే లక్ష్యంగా ప్రతి ఉపాధ్యాయుడు పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నూతన అధునాతనమైన బోధన పద్ధతులను ఉపయోగిస్తూ, విద్యార్థుల్లో సామార్థ్యాలతో పాటు విభాగాన్ని పెంపొందింగానికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు ప్రాథమిక సామార్థ్యాలపై తగిన సూచనలు ఇచ్చారు. విద్యార్థుల విద్యాబోధనలపై ప్రగతి ఎలా ఉంది అనే అంశంపై కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీల ఏర్పాటు

కోదాడ టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త

వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో ప్రజల సౌకర్యార్థం గురువారం సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ సిమెంట్ బెంచీలను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు చల్లా లక్ష్మీనర్సయ్య, కార్యదర్శి ఇమ్మడి సతీష్‌బాబు, కోశాధికారి వెంపటి ప్రసాద్, వైస్ గవర్నర్ వంగవీటి గురుమూర్తి, ఐపిసి పబ్బా గీత, ఆర్‌సి చల్లా విజయశేఖర్, జగిని ప్రసాద్, వెంపటి పద్మ మధుసూదన్, మాజీ వైస్ ఎంపిపి ఒరుగంటి పాండు, బండారు శ్రీనివాసరావు, గాధంశెట్టి శ్రీనివాసరావు, పందిరి సత్యనారాయణ, గుడుగుంట్ల సాయి, కొత్త శ్రీకాంత్, యాదా రాణి తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల స్థాయిలోనే పిల్లలకు
# విలువల ఆధారిత బోధన ఎంతో ఆవశ్యకం

***హుజూర్‌నగర్‌రూరల్ ప్రభాతవార్త***

మండలంలోని అమరవరం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అధ్యక్షతనజరిగిన సూరజ్ పబ్బతి అనే ఎన్నారై సాధించిన పీపుల్స్ ఫర్ ఇండియా (పిఎఫ్ఐ) అనే సంస్థ స్థానిక పాఠశాలకురూ.12 వేల విలువ చేసే పోర్టబుల్ మైక్‌ను బహుకరించే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ సుజాత అంజిరెడ్డి, ఎస్ఐ కట్ట వెంకటరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి సైదిరెడ్డి మాట్లాడుతూ పిఎఫ్ఐ సంస్థ భారతదేశంలోనే ప్రభుత్వ గ్రామీణ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేలా వివిధ రకాల నైపుణ్యాలను, విలువలను పెంపొందించడానికి,



పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి వారు చేస్తున్న కృషి చాలా అభినందనీయమని వారికి గ్రామప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాల స్థాయిలోనే ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులలో నాయకత్వ లక్షణాలతో పాటు విలువలతో కూడిన సమాజ స్థాపనకు, నైతిక ఆధ్యాత్మిక సామాజిక ఆర్థిక విలువలను పెంపొందించే బృహత్తర బాధ్యతలను నిర్వహించాలని, పాఠశాల స్థాయిలోనే పిల్లలకు విలువల ఆధారిత బోధన ఎంతో ఆవశ్యకమని తెలియజేశారు. ఎస్ఐ వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన జీవితాన్ని అలవర్చుకోవాలన్నారు. కఠిన సాధనతో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. గ్రామ సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటి చైర్మన్ తండు వీరస్వామి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, యాదగిరి శ్రీనివాసరావు, బ్రహ్మచారి, బాలసైదులు, విజయనిర్మల, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చదరంగం ద్వారా మేధాశక్తి పెంపొందుతుంది : మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా

***నేరేడుచర్లటౌన్ నవంబర్ 17 ప్రభాతవార్త***

చదరంగం క్రీడ ద్వారా మేధాశక్తి పెంపొందుతుందని నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి పేర్కొన్నారు. ఆమె గురువారం గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా నేరేడుచర్ల శాఖ గ్రంధాలయంలో నిర్వహించిన చదరంగం పోటీలను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు, పెద్దలు చదరంగం ఆట ఆడాలని దీనివలన మెదడు చురుకుగా పని చేస్తుందన్నారు. అనేక మంది ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు, శాస్త్రవేత్తలు



గ్రంధాలయాలలోచదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పేర్కొన్నారు. గ్రంధాలయాల్లో అన్ని రకాల పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, గ్రంధాలయ అధికారి లలితాదేవి, కార్యదర్శి నక్క గిరిబాబు, కార్యవర్గ సభ్యులు షేక్ బషీర్, పిల్లలమర్రి పుల్లారావు, కాలం నాగయ్య, బోరెడ్డి శ్వేత, టిఆర్ఎస్ నాయకులు ఇంజమూరి రాములు, గంట సైదులు, ఇంజమూరి ఎల్లయ్య, ఇంజమూరి రాజేష్, తిక్కల శ్రీకాంత్, షేక్ ఖైరూన్, బి. భరత్, తిహారిక్, చైతన్య, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజును పరామర్శించిన మాజీ సీఎల్‌పీ నేత జానా



***హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 17:***

అనుముల మండలం పేరూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చవ్వాకుల రాజు తండ్రి చవ్వాకుల విశ్వనాథం అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి చవ్వాకుల రాజును పరామర్శించారు. ఈసందర్భంగా రాజు తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ కాకునూరి నారాయణగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పొదిల కృష్ణ, శాగం పెద్దిరెడ్డి, మజహార్ మొయినుద్దీన్, కుందూరు రాజేందర్‌రెడ్డి, పోషం శ్రీనివాస్‌గౌడ్, రిక్కల వెంకట్‌రెడ్డి, జానీపాషా, గౌస్, రావణ, శ్రీనివాస్‌యాదవ్, శ్రీను, కోట నాగిరెడ్డి, నకిరేకంటి సైదులు, అజ్గర్, యూసుఫ్, అజ్జు, సాజిద్, మదార్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



***హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 17 ప్రభాతవార్త***

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు నూతనంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన జ్ఞానేశ్వర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పూర్వవైభవం పొందే విధంగా అందరు కలిసి పని చేయాలని, పార్టీ కొరకు గతంలో పని చేసిన మాజీ నాయకులను పార్టీలోకి ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ అలీ, నేరేడుచర్ల టౌన్ పార్టీ అధ్యక్షుడు పాల్వాయి రమేష్, నేరేడుచర్ల మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య, నేలపట్ల అంజయ్యగౌడ్, పాతకోటి లింగారెడ్డి, చల్లా వంశీ, బెల్లంకొండ రామజోగి, ఎలక వెంకటేశ్వర్లుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో పార్లమెంట్‌ను జయప్రదం చేయాలి



***హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 17:***

ఈనెల 25వ తేదీన ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో నిర్వహించే ఛలో పార్లమెంట్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమావత్ శోభన్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం అనుముల మండలంలోని శ్రీకృష్ణ బీపీఈడీ, యంపీఈడీ కళాశాలలో ఛలో పార్లమెంట్ కరపత్రాలను అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలోకి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తోందన్నారు. యువతకు స్ఫూర్తిదాయకమైన భగత్‌సింగ్, అంబేద్కర్, పెరియార్, నారాయణగురు వంటి వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల నుంచి తొలగించడం జరుగుతున్నదని, దీంతో పాటు దేశ చరిత్రను వక్రీకరిస్తున్నారని అరోపించారు. ఈనెల 25వ తేదీన నిర్వహించే ఛలో పార్లమెంట్‌కు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాగార్జునసాగర్ డివిజన్ నాయకుఉ ఫర్షియా, రమేష్, స్వామి, బాలచందర్, సంజు, శేఖర్, సాయి, రవి పాల్గొన్నారు.

## అన్నదానం అభినందనీయం: ఎమ్మెల్సీ



***హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 17:***

అయ్యప్ప, అంజనేయస్వామి మాలలు ధరించిన భక్తులకు 40 రోజులు పాటు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. హాలియాలోని సీతారామచంద్రస్వామి అలయంలో అఖిల భారత అయ్యప్ప సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న అన్నదాన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈసందర్భంగా హనుమాన్ అలయంలోప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి స్వాములకు అన్నదానం పడ్డించారు. కార్యక్రమంలో మోహన్‌గురుస్వామి, ఎంపీపీలు అంగోతు భగవాన్‌నాయక్, సుమతిపురుషోత్తం, కొత్తపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ బాలునాయక్, గుంటుకమధు, అబ్దుల్ హాలీం, అంజాద్‌ఖాన్, గౌరు శ్రీనాథ్, బాలు, అయ్యప్ప, హనుమాన్, శివ, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు అకాంక్ష విద్యార్థుల ఎంపిక

***హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 17:***

ఈనెల 6వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా రాంపూర్ మోడల్



హైస్కూల్‌లో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సాఫ్ట్‌బాల్ సెలక్షన్‌లో హాలియా మున్సిపాలిటీలోని అకాంక్ష హైస్కూల్‌లకు చెందిన విద్యార్థులు చక్కని ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఎంపికైన విద్యార్థులు ఈనెల 18,19,20 తేదీలలో నిజామాబాద్ జిల్లా అర్మూర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. పోటీలకు ఎంపికైన విద్యార్తులు బనావత్ సాయికుమార్, రమావత్ గణేష్, రమావత్ సునీల్, శివాజీలను గురువారం పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు, డైరెక్టర్లు ఉన్నం శ్రీనుబాబు, పేలపూడి బాలకృష్ణ, ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, మహ్మద్ కరీం, పీఈటీ అవుల చంద్రశేఖర్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## సెషన్స్ కోర్టు ఏర్పాటులో ఉత్తమ్ కృషి అభినందనీయం

***హుజూర్‌నగర్‌టౌన్ ప్రభాతవార్త***

హుజూర్‌నగర్‌కు అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు మంజూరులో ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిన కృషి అభినందనీయమని రైల్వే జోనల్ మెంబర్ యరగాని నాగన్నగౌడ్, పిసిసి మెంబర్ దొంగరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌లు అన్నారు. గురువారం ఎంపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గతంలో మంత్రిగా ఉన్న సమయంలో కోర్టు భవన సమితి ఏర్పాటు చేసి ఉండటం వలన నేడు అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు మంజూరుకు దోహదపడిందన్నారు. నియోజకవర్గంలో అన్ని మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ఉత్తమ్‌సారధ్యంలోనే జరిగిందన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఎల్లప్పుడు ఉత్తమ్‌కు రుణపడి ఉంటామన్నారు. ఈ



కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి వీరబాబు, జక్కుల మల్లయ్య, గురవయ్య, కుక్కడపుమహేష్, మేళ్లచెరువు

# ఏఐటియుసి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి: మేకల

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 17 ప్రభాతవార్త**

ఈనెల 19న నడిగూడెంలో జరగనున్న ఏఐటియుసి సూర్యాపేట జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు కోరారు. గురువారం నేరేడుచర్లలో జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల, ప్రజల త్యాగాలతో నిర్మించిన ప్రభుత్వ రంగ



సంస్థలను కారుచౌకగా కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతుందని విమర్శించారు. కార్మికవర్గం త్యాగాలతో సాధించుకున్న కార్మిక సంక్షేమ 44 చట్టాలు రద్దు చేసి 4 కోడ్‌లుగా రూపొందించి కార్మికులను పెట్టుబడి దారులకు కట్టుబానిసలుగా మార్చే ప్రయత్నంచేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లాలో ఉన్న పరిశ్రమలలో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు, ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ త్రిపురం సుధాకర్‌రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, అయిల నాగేశ్వరరావు, గైగుళ్ల శ్రీరాములు, వజ్రాల లింగాచారి, పర్సనబోయిన

# ఐకెపి కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 17 ప్రభాతవార్త**

ఐకెపి కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు కోరారు. గురువారం నేరేడుచర్లలోని అరిబండి భవన్‌లో జరిగిన సిపిఎం పట్టణ కమిటి సమావేశంలో మాట్లాడుతూ ఐకెపి కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగకపోవడంతో రైతులు రహదారుల మీద ధాన్యం ఆరబెట్టుకోవడంలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు.



క్వింటాకు రూ.2500ల ధర కల్పించాలని కోరారు. ధర్మ కాంటాలలో ఎలాంటి అవకవకతవకలకు పాల్పడకుండా సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే యాసంగి సీజన్‌కు రైతులకు కావలసిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సబ్సిడిపై సహకార సంఘాల ద్వారా రైతులకు అందించాలని కోరారు. ఈ సమావేశానికి ఎస్‌కె.హఫీజ్ అధ్యక్షతన వహించగా పట్టణ, మండల కార్యదర్శులు కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీను, పట్టణ కమిటి సభ్యులు కుంకు తిరపతయ్య, కొండపల్లి వరలక్ష్మి, నీలా రామ్మూర్తి, సట్టు శ్రీను, ఎడ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# 21 గ్రామ, గ్రామాన మత్స్యకారుల జెండా పండుగలు

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 17 ప్రభాతవార్త**

ఈనెల 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లాలోని అన్ని గ్రామాలలో మత్స్యకారులు జెండా పండుగలు జరుపుకోవాలని సూర్యాపేట జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పేరబోయిన వీరయ్య, రాష్ట్ర కార్యదర్శి లింగనబోయిన రామకృష్ణలుపిలుపునిచ్చారు. గురువారం నేరేడుచర్లలో ముదిరాజ్ జెండా పండుగల వాల్ పోస్టర్‌ను విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గత 8 సంవత్సరాల నుండి



ప్రత్యేక జివోల ద్వారా ప్రతిముదిరాజ్ కులస్థులను 18 సంవత్సరాలు నిండిన వారిని విధిగా మత్స్య సొసైటిలో సభ్యత్వం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.300 కోట్లతో 63వేల వాహనాలను, రూ.150 కోట్లతో 3200 మందికి మినీ నాలుగు చక్రాల వాహనాలను మంజూరు చేసిందని, జివో.నెం.266 ద్వారా పంచాయితీ చెరువులనమత్స్యశాఖ సొసైటిలో కలపడం జరిగిందని, రూ.75 కోట్లతో మత్స్యసొసైటిలకు కమ్యూనిటి హాల్ నిర్మించడానికినిర్మించడానికి నిర్ణయించినట్లు, మూడు నెలల్లోనే 1000 నూతన ముదిరాజ్ సొసైటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 21న అన్ని గ్రామాలలో ముదిరాజ్ జెండాను ఎగురవేసి పండుగలా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు టి.శ్రీకాంత్, చింతకాయల సూరయ్య, పర్వత వెంకటేశ్వర్లు, తిక్కల కృష్ణారావు, రామారావు, సాయికుమార్, అక్కిరెడ్డి శ్రీను, శ్రవణ్‌కుమార్, పంగ శ్రీనివాస్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**తిరుమలగిరి నవంబర్ 17 ప్రభాతవార్త**

యుటిఎఫ్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండలకేంద్రంలో నిర్వహించే విద్య మహాసభలను విజయవంతం చేయాలని మండలకేంద్రంలోని ఎమ్మార్సీలో గురువారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఐ.శాంతయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, నాణ్యమైన విద్యను అందించాలని ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో టిఎల్ఎంని ఉపయోగించి బోధన జరపాలని సూచించారు. యుటిఎఫ్ మండల అధ్యక్షుడు చల్లగుండ్ల సోమయ్య మాట్లాడుతూ ప్రమోషన్లతో కూడిన బదిలీలను చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న డిఏ బకాయిలను విడుదల చేయాలని, పిఆర్‌సి బకాయిల ఏరియర్స్‌ను విడుదల చేయాలని, మోడల్ స్కూల్, కెజిబివి పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ హెల్త్‌కార్డులు ఇవ్వాలని, సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి జడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి, జలాల్‌పురం కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు జి.అశోక్, టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి విఎల్ఎన్.చారి, మండల మహిళ అధ్యక్షురాలు పి.నాగమ్మ, అకాడమిక్ కన్వీనర్ ఆర్.శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్ ఎల్.సక్రు, ఉపేందర్, వీరారెడ్డి, తావిక్, ఇంతియాజ్, ఎల్.శ్రీనివాస్, రవీందర్, రామకక్కయ్య, ఎం.శ్రీనివాస్, సుందర్, సత్యనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు

# కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలి



**మేళ్లచెరువు నవంబర్ 17 ప్రభాతవార్త**

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో గురువారం ఏఐటియుసి మండల సర్వ సభ్య సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, కార్మికుల పట్ల ప్రధాని మోడీ నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 19న నడిగూడెంలో జరుగు జిల్లా మహాసభలలో ప్రతి ఒక్కరు పాల్గొని కార్మికుల మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభ కరపత్రాలను విడుదల చేసి అందరికీ అందజేశారు. ఏఐటియుసి మేళ్ళచెరువు మండలశాఖ నూతన అధ్యక్షునిగా యలమంద, గౌరవ అధ్యక్షునిగా శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీనుతోపాటు కార్యదర్శుల ను, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జట్టి ప్రసాద్, ఉస్తేల నారాయణరెడ్డి, సారెడ్డి పాపిరెడ్డి, ఉపవ్రతల కోటమ్మతో పాటు పలు కార్మిక సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## చదరంగం పోటీలో విజేత ప్రగతి విద్యార్థి

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 17 ప్రభాతవార్త**



గ్రంథాలయ వారోత్సవాలలో నేరేడుచర్ల శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన చదరంగం పోటీలో స్థానిక ప్రగతి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం విద్యార్థి జి.చరణ్‌తేజారెడ్డి ప్రథమ స్థానం సాధించారు. ప్రథమస్థానం సాధించిన విద్యార్థిని పాఠశాల చైర్మన్ కొప్పుల రంగారెడ్డి, ప్రధానోపాధ్యాయులు కొప్పుల భాస్కర్‌రెడ్డి అభినందించారు. తమ పాఠశాల విద్యార్థి మొదటి బహుమతి సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసానిని కలిసిన నేతలు



**నేరేడుచర్లటౌన్ నవంబర్ 17 ప్రభాతవార్త**

తెలంగాణ తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను హుజూర్‌నగర్ నియోజకవర్గ నాయకులు, నేరేడుచర్ల టిడిపి పట్టణ అధ్యక్షుడు, నియోజకవర్గ నాయకులు పాల్వాయి రమేష్ ఆధ్వర్యంలో గురువారం కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునితో నియోజకవర్గ సమస్యలను వివరించినట్లు పాల్వాయి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి ఎలక వెంకటేశ్వర్లు, ఉమ్మడి నల్లగొండ జిల్లా పార్లమెంట్ బిసి సెల్‌అధ్యక్షులు బెల్లంకొండ రామజోగి, పార్లమెంటరీ తెలుగు యువత కార్యదర్శి చల్లా వంశీ, హుజూర్‌నగర్ మండల,పట్టణ అధ్యక్షులు షేక్ అలీ, నేలపట్ల అంజయ్య, నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య, గరిడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి పాతకోటి లింగారెడ్డి, లక్కవరం గ్రామ అధ్యక్షుడు కస్తాల కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.

## తొండలో మానటరింగ్ కమిటి సమావేశం



**తిరుమలగిరి నవంబర్ 17 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ లెవల్ మానటరింగ్ సపోర్ట్ కమిటి నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి నెమరుగొముల స్నేహలత హాజరై ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులు, బాలింతలు భోజనం చేయాలని ఆమె సూచించారు. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని, ప్రజలు అందరు అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎండి.కైరున్నీసా, పంచాయితీ కార్యదర్శి గోపాల్‌రెడ్డి, గ్రామస్థులు, బాలింతలు, తల్లులు, అంగన్‌వాడీ టీచర్ మంజుల, అశ్విని, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

**మేళ్ళచెరువు నవంబర్ 17 ప్రభాతవార్త**

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో కార్తీక గురువారం సందర్భంగా సాయి నాదుని పల్లకీసేవ ఉత్సవం, హారతులు, కార్తీక దీపప్రార్ధనలు, పంచామృతాభిషేకములు, భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**భువనగిరి, నవంబర్ 17 ప్రభాతవార్త :**

భువనగిరి మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో నిరుపేత కుటుంబానికి చెందిన ఎస్.కె గౌసియా ఇటీవల మృతిచెందగా టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ తన సొంత నిధులతో రూ.2500, 25 కేజీలు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజ్‌పూర్ గ్రామ సర్పంచ్ సురేష్, ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె యాకూబ్, నాయకులు ఎస్కె హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తాం



కోదాడ టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త

కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం పట్టణ ంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రోగులకు అన్ని విధాల మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసు పత్రులను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఆసుపత్రికి సంబంధించి చేయాల్సిన అభివృద్ధి పనులు రోగులకు ఉపయోగపడే అన్ని సౌకర్యాల కొరకు అన్ని అనుమతులు మంజూరు చేస్తుందన్నారు. ఆసుపత్రి సెన్సెస్ కూడా గత ఆరు నెలల నుండి మెరుగుపడ్డాయన్నారు. ఆసుపత్రికి వచ్చే వారికి సిబ్బంది అందరూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నందున వెంటనే ఆ పనులు చేయించాలని, జనరేటర్ మరమ్మత్తులు చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఇటీవల అందుబాటులోకి వచ్చిన తాగు నీరు, ప్లాంట్‌ను అలాగే ఆసుపత్రి మొత్తం నూతన ఎలక్ట్రికల్ వైరింగ్, పోస్టుమార్టం రూమ్ రెనోవేషన్ అటెండెన్స్ షెడ్, రక్త నిల్వ కేంద్రం, పార్కింగ్ షెడ్ తదితర అభివృద్ధి పనులు పరిశీలించి అవి త్వరలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న స్కానింగ్, డిజిటల్ ఎక్స్ రే, ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ సేవలు, ల్యాబ్ టెస్టులు, అన్ని ఎమర్జన్సీ సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతా కవితారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, పబ్బా గీత, సూపరింటెండెంట్ రజిని, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, డాక్టర్ కరుణ్, విజయ్, సురేష్, నాయకులు వెంపటి మధుసూదన్, చందు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి



మునగాల, నవంబర్ 17 ప్రభాతవార్త

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 2వ మహాసభలు ఈ నెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగుతున్న సందర్భంగా 27న జరిగే మహాప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు అన్నారు. గురువారం సు ందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన సిపిఎం, రైతు సంఘం మ ండల కమిటీల సంయుక్త సమావేశం బట్టిపల్లి సుందరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1936లో ఏర్పడిన నాటి నుండి రైతు సంఘం అనేక సమరశీల పోరాటాలు చేసిందని, జమిందార్, జాగీర్ధార్‌ల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సుదీర్ఘ కాలం పోరాడిందన్నారు. స్వామినాధన్ కమీషన్ సిఫారసులను అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, కౌలు రైతులకు రుణార్హత కార్డులు ఇవ్వాలని, అనేక రైతు సంఘాలను కలుపుకుని ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, చందా చంద్రయ్య, స్టాలిన్‌రెడ్డి, సతీష్, ఆరె రామకృష్ణారెడ్డి, విజయలక్ష్మి, ఉదయమ్మ, సీతారాములు, కనకయ్య, జానకిరెడ్డి, మల్లారెడ్డి, బచ్చలకూర స్వరాజ్యం, వీరబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే తెలంగాణ సర్కార్ ధ్యేయం



కోదాడ రూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ తెలిపారు. గురువారం కోదాడ పిఏసిఎస్ ఆధ్వర్యంలో తమ్మరబండపాలెం, గుడిబండ, గణపవరం గ్రామాల్లో, ఐకెపి ఆధ్వర్యంలో రెడ్లకుంట, గణపవరం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమన్నారు. రైతుబంధు, రైతు భీమా, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు 24 గంటల కరెంట్ అందిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సిఎం కెసిఆర్ పాలనలో తెలం గాణ అభివృద్ధి చెందిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వాలు రైతులను అరిగోస పెట్టాయని, ముఖ్యమంత్రి చేపట్టిన సంస్కరణలు, పథకాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం పండుగలా మారిందన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. అన్న దాతలు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, మట్టి, తాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర మ్‌న్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, ఎంపిపి చింతా కవితారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఆవుల రామారావు, వైస్ ఎంపిపి మల్లెల రాణి బ్రహ్మయ్య, కౌన్సిలర్ నరేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు అలివేలు మంగమ్మ, విజయ కిరణ ్‌కుమార్, లీలావతి, అప్పారావు, నరేష్ నాని, వెంపటి మధుసూదన్, నరసింహారావు, కోదాటి కృష్ణయ్య, కనగాల శ్రీధర్, మల్లెల పుల్లయ్య, సలీం తదితరులు

## పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు న్యాయం చేయాలి

పాలకవీడు, నవంబర్ 17 ప్రభాతవార్త

పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు న్యాయం చేయాలని రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు మలమంటి దర్గారావు అన్నారు. గురువారం మండలంలోని గుండ్లపహాడ్, గుండెబోయినగూడెం గ్రామాల్లో గ్రామ సర్పంచ్‌లు మలమంటి పద్మ సైదయ్య, నేరెడ సైదులు అధ్యక్షతన పోడు భూములపై గ్రామసభ నిర్వహించి ఎఫ్ఆర్‌సి కమిటీ సభ్యుల అభి ప్రాయాలను కీలకంగా పరిగణించారు. పోడు వ్యవసాయం చేస్తున్న రైతులను ఫారెస్టు అధికారులు అడుగుడుగునా అడ్డుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. రైతులకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుందన్నారు. ఎమ్మెల్యే సైదిరెడ్డి రైతులకు హక్కు



పత్రాలు కల్పించే విషయంలో ప్రతినిత్యం అధికారులతో మాట్లాడుతూ ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూడాలని ఆదేశిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అందరికీ హక్కు పత్రాలు అందించి రైతులకు సహాయం చేయాలని ప్రయత్నిస్తుంటే కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమాల్లో కార్యదర్శులు మధు, శివకృష్ణ, ఎఫ్ఆర్‌సి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాంగ్ రూట్‌కు రైట్ చెప్పిన పోలీసులు

మునగాల, నవంబర్ 17 ప్రభాతవార్త

రాంగ్ రూట్‌కు పోలీసులు రైట్ చెప్పిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అక్కడికక్కడే ఐదుగురు మృతి చెందగా చికిత్స పొందుతూ ఒకరు గురువారం మృతి చెందారు. మృతురాలి ఇళ్లు సర్వీస్ రోడ్డులో ఉండడంతో పోలీసులే రాంగ్ రూట్ ద్వారా వాహనాలను 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఎదురు వెళ్లేలా చూడడం గమనార్హం. మిల్లుల వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుండి మళ్లింపు జరిపే అవకాశం ఉన్నప్పటికీ దీనికి విరుద్ధంగా అండర్ పాస్ వద్ద నుండి భారీ వాహనాలను సైతం రాంగ్ రూట్ ద్వారా మళ్లించడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనన్న భయాందోళనతో మండల ప్రజలు ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు మునగాల పోలీస్‌శాఖపై నిఘా సారించి రహదారి నిబంధనలు సక్రమంగా పాటించేలా రోడ్డు ప్రమాదాలు నివారించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

## భోదనా పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలి

నడిగూడెం, నవంబర్ 17 ప్రభాతవార్త



ఉపాధ్యాయులు తరగతి గదుల్లో భోదన చేసేటప్పుడు భోదనా పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని ఎంఈవో సలీం షరీఫ్ కోరారు. మండలంలోని తెల్లబెల్లి కాంప్లెక్స్‌లో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి పాఠశాలలో కనీస సామర్ధ్యాల సాధన కొనసాగాలన్నారు. విద్యార్థులు సామర్ధ్యాల ప్రగతిని మెరుగుపర్చడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. భోదనా వ్యూహం ఉండాలన్నారు. ఆశించిన అభ్యసన ఫలితాలు పొందాలంటే భోదనపై ఆధారపడి ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో నోడల్ అధికారి శరత్‌బాబు, రిసోర్స్ పర్సన్ రామానాయక్, నర్సింహరావు, నందిగామ రామారావు, గోవర్ధన్, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, కోటిరెడ్డి, శ్రీనివాసరావు, భిక్షం, సైదులు, పద్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సంఘటిత కార్మికులుగా గుర్తించాలి

నడిగూడెం, నవంబర్ 17 ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులను సంఘటిత కార్మికులుగా గుర్తించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 19న నడిగూడెంలో జిల్లా ఎఐటియుసి రెండవ మహాసభ నిర్వహిస్తున్నందున గురువారం ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభల విజయవంతానికి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిన ప్రాంతంలో ఈ సభలు నిర్వహించడం హర్షణీయమన్నారు. మునగాల పరగణా ఉద్యమాలకు పుట్టినిల్లు అన్నారు. భవనాల నిర్మాణానికి ఉపయోగించే మెటీరియల్ ధరలు విపరీతంగా పెంచడంతో నిర్మాణాలు తగ్గుముఖం పట్టాయన్నారు. దీంతో కార్మికులు ఉపాధి కోల్పోయి వలసలు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. మహాసభల విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు లతీఫ్, జానిమియా, రాఘవరెడ్డి, గని, మహ్మద్ అఫ్జల్, పల్లపు శ్రీనివాసరావు, ధనయ్య, మల్లిఖార్జున్, దేవరంగుల వీరన్న, దుర్గారావు, గోపాల్, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డుల పరిశీలన

మునగాల, నవంబర్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామపంచాయితీలో గల రికార్డులను గురువారం డిఎల్‌పీవో శ్రీరాములు పరిశీలించారు. పారిశుద్య నిర్వహణ., ఇంటి పన్నుల వసూళ్ల రికార్డుల సక్రమ నిర్వహణపై తనిఖీ చేశారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, విధి నిర్వహణలో అలసత్వం వహించినా, అక్రమాలకు పాల్పడినా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

దేవరకొండ, నవంబర్ 17 (ప్రభాతవార్త):
నాబార్డ్ వారి సౌజన్యంతో ఏపీజీవీబీ బ్యాంక్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలో గురువారం బ్యాంకు మేనేజర్ బుచ్చన్న ఆధ్వర్యంలో కళాజాత బృందం ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు, ఖాతాదారులకు అవగాహన సదస్సును నిర్వహించారు, ఏపీజీవీబీ బ్యాంకు వినియోగదారులు, ప్రజలు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని ఆటపాటలతో కోరారు, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ పథకాల గురించి వివరించారు, అలాగే ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఏటీఎం వాడకం రూపే కార్డు, ఫోన్ పే, గూగుల్ పే, వినియోగం గురించి కళాజాత బృందం వారు వివరించారు, వీటి వినియోగం ద్వారా సమయం ఆదా అవుతుందని తెలిపారు, బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించి ప్రభుత్వం అందించే ఇన్సుట్ సబ్సిడీ సద్వినియోగం చేసుకోవాలన్నారు, బ్యాంకులో డిపాజిట్ చేసేవారికి అధికంగా వడ్డీ ఇచ్చే ఏకైక బ్యాంకు ఏపీజీవీబీ అన్నారు, అలాగే బంగారంపై రుణాలు తీసుకునే వారికి స్వల్ప వడ్డీతో రుణాలు అందిస్తున్నట్లు వారు వెల్లడించారు, అనంతరం బ్యాంకు మేనేజర్ బుచ్చన్న మాట్లాడుతూ రైతులు, మహిళలు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని, వ్యవసాయ రుణాలతో పాటు ద్వాక్రా రుణాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా రూ. 436 చెల్లిస్తే సాధారణ మరణానికి 2 లక్షలు , సురక్ష బీమా



రూ. 20 చెల్లిస్తే ప్రమాదంలో మరణిస్తే 2 లక్షలు, రూ.1000 చెల్లిస్తే 20 లక్షల ప్రమాద బీమా పొందవచ్చునని, బ్యాంకులో ఖాతా ఉండి సంవత్సరానికి ఒకసారి చెల్లించి బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ తెలిపారు, ప్రతి ఒక్కరూ బ్యాంకు అకౌంట్ కలిగి ఉండాలని, వాటి ద్వారా వివిధ రకాల పథకాల ద్వారా లబ్ధి పొందవచ్చునని తెలిపారు, కాగా ప్రజలకు, ఖాతాదారులకు ఏపీజీవీబీ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించిన కళాబృందాన్ని మేనేజర్ బుచ్చన్న అభినందించారు, ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రాజశేఖర్, కళాబృందం వారు, గ్రామ రైతులు, ప్రజలు, ఖాతాదారులు పాల్గొన్నారు,

## వార్డులో పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ

సూర్యాపేట , నవంబర్ 17 (ప్రభాతవార్త):
తమ పెళ్లిరోజున పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రుపాకర్ దంపతులు టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రుపాకర్ ల 20వ పెళ్లిరోజు సందర్భంగా గురువారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లోని గండూరి పావని క్రుపాకర్ నివాసం వద్ద 44,45 వార్డులో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు 20 మందికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వార్డులో చెత్త సేకరణతో పాటు పరిశుభ్రంగా వుంచడానికి నిరంతరం కృషి చేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు తనవంతు సహాయం చేయడం సంతోషంగా వుందని అన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సహకారంతో



రెండవ సారి వార్డు కౌన్సిలర్ గా గెలిచి నిత్యం వార్డు ప్రజలకు అందుబాటులో వుంటూ , వార్డు అభివృద్ధి కి పనిచేస్తూ, పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కుక్కడపు సాలయ్య, భిక్షం, బచ్చలకూరి సైదులు, తెరటపల్లి సతీష్, కళ్యాణ్, సందీప్, వెంకటేష్, ఫణి, దోగుపర్తి ప్రవీణ్ పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీ స్వామివారి సేవలో కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి

యాదగిరిగుట్ట ,నవంబర్ 17 (ప్రభాతవార్త
యాదాద్రి లక్ష్మీ నరసింహా స్వామి వారిని కేంద్ర బొగ్గు,గనులు మరియు పార్లమెంటు వ్యవహారా శాఖ మంత్రి ప్రహ్లద్ జోషి గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు . ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలో స్వయంబుల దర్శనం అష్టోత్తర పూజలు చేసిన అనంతరం అద్దాల మంటపం సమీపంలో ఆలయ అర్చక స్వాములు వేద ఆశీర్వచనం చేశారు. శ్రీ స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదాన్ని అందించారు. ఆలయ పరిసరాలను పరిశీలించాడు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఎయిర్ పోర్ట్ అథారిటీ డైరెక్టర్ కాసం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, రాష్ట్ర నాయకులు ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్, కాదూరి అచ్చయ్య, ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బువనగిరి శ్యాంసుందర్ , ప్రధాన కార్యదర్శి బెలిదే అశోక్ , సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్, రంగా సత్యనారాయణ, తాళ్ల భాస్కర్ రెడ్డి, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు నంగునూరు బాలరాజు, ఆలేటి కర్ణ, మందోజు నరేష్, గంటరావు, నరేష్, కాదునూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు

యాదగిరిగుట్ట ,నవంబర్ 17 (ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబ పాలన కు చరమగీతం పాడుతూ టిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రధాని మోదీ నేతృత్వంలో తెలంగాణలో బిజెపి పార్టీ అధికారం ను ప్రజలు కోరుకుంటున్నారని కేంద్ర బొగ్గు గనులు మరియు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లద జోషి అన్నారు. గురువారం ఆయన యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారిని ఆయన దర్శించుకున్నానంతరం మీడియాతో మాట్లాడారు.తెలంగాణలో యాదాద్రి లక్ష్మి నరసింహా స్వామి దర్శనం చేసుకుని బువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం యొక్కఅసెంబ్లీ మరియు పార్లమెంట్ నియోజకవర్గా లలో బిజెపి గెలుపు కోసం వచ్చినట్లు, అందుకోసం వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందుకోసం యాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారిని దర్శనం చేసుకుని ఆశీర్వాదం తీసుకుని కార్యక్రమాలను మొదలు పెడుతున్నట్లు ఆయన చెప్పారు. తనకు పూర్తి విశ్వాసం ఉందని తెలంగాణలో గతంలో టిఆర్ఎస్ పార్టీ ఉండగా ఇప్పుడు టిఆర్ఎస్ పార్టీని ప్రజలు మర్చిపోయారన్నారు. కెసిఆర్, కేటీఆర్ కుటుంబ సభ్యుల పైన తెలంగాణ ప్రజలకు విశ్వాసం పోయిందని,తెలంగాణలో బిజెపి పార్టీ పని చేసుకోవడానికి తగిన శక్తిని ప్రసాదించమని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహాస్వామి వారిని కోరుకున్నట్లు మంత్రి చెప్పారు.తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీని మొత్తం భూస్థాపితం చేసి తెలంగాణ ప్రజలు బిజెపిని అధికారంలోకి తెచ్చి మోడీ గారి నేతృత్వంలో తెలంగాణ సర్కార్ పనిచేయాలని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ,ఎయిర్ ఫోర్ట్ అథారిటీ డైరెక్టర్ కాసం వెంకటేశ్వర్లు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, రాష్ట్ర నాయకులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ ,జిల్లా కోశాధికారి కాదూరి అచ్చయ్య, ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ చిరిగే శ్రీనివాసు, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు బువనగిరి శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి బెలిదే అశోక్ , సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్, రంగా సత్యనారాయణ, తాళ్ల భాస్కర్ రెడ్డి ,యువజన పట్టణ అధ్యక్షులు నంగునూరు బాలరాజు, ఆలేటి కర్ణ, మందోజు నరేష్, గంటరావు నరేష్ ,కాదూరి నవీన్ తదితరులున్నారు.

## సీనియర్ జర్నలిస్టుపై దాడి చేసిన వారి శిక్షించాలి

తుంగతుర్తి, నవంబర్ 17 (ప్రభాతవార్త):
తిరుమలగిరి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బైరబోయిన వెంకటేశ్వర్లుపై దాడి చేసిన గుండాలను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని పార్టీ జిల్లా సమితి సభ్యులు,తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానోతు అమృనాయక్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పత్రికా దినోత్సవం రోజున పత్రిక విలేకరిపై దాడి చేయడం సిగ్గుచేటైన విషయమని అన్నారు. తిరుమలగిరి మండలంలోదళిత బంధు విషయంలో జరుగుతున్న అవకతవకలను వెలికి తీసినందుకే కావాలనే కొంతమంది గుండాలు బుధవారం సాయంత్రం ఒంటరిగా ఉన్న వెంకటేశ్వర్లు పై దాడి చేసి చంపుతామని బెదిరించడం సభ్య సమాజం సిగ్గుతో తలవంచుకునే విషయమని అన్నారు. వెంకటేశ్వర్లు పై దాడి చేసిన గుండాలను శిక్షించని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ముదిరాజ్ సంఘం నూతన పట్టణ కమిటీ ఎన్నిక

దేవరకొండ, నవంబర్ 17 (ప్రభాతవార్త):



అంతా ఐక్యంగా ఉండి రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించాలని ముదిరాజుల సంఘం జిల్లా అధ్యక్షులు వెలుగు రవి, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బుడిగ వెంకటయ్య లు అన్నారు, గురువారం దేవరకొండ పట్టణంలో కోదండ రామాలయంలో నూతన ముదిరాజ్ పట్టణ కమిటీని ఎన్నుకొని మాట్లాడారు, నూతన పట్టణ అధ్యక్షులుగా రాసమల్ల నాగయ్య, ఉపాధ్యక్షులుగా తూటుపల్లి రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా రెడ్డి శంకర్, కార్యదర్శిగా కొప్పరి శ్రీను, సహాయ కార్యదర్శిలుగా జింకల మధు, జింకల శివ, తూటుపల్లి శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పంగా అజయ్ లతో కమిటీని ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో ముదిరాజుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## సమర్థ విద్యా బోధన చేయాలి: సెక్టోరియల్ అధికారి దేవరశెట్టి జనార్ధన్

పెన్‌పహాడ్, నవంబర్ 17 (ప్రభాతవార్త):



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన సమర్థవంతమైన విద్యాబోధన చేయాలని జిల్లా సెక్టోరియల్ అధికారి దేవరశెట్టి జనార్ధన్ అన్నారు. మండల కేంద్రంలోని మానవ వనరుల కేంద్రంలో జరిగిన మండల స్థాయి కాంప్లెక్స్ సమావేశానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యా ఫలాలు అందాలంటే సమర్థ బోధనకు పాఠ్యప్రణాళికలు, టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ ఉండాల్సిందేనన్నారు. మండలంలో తొలిమెట్టు కార్యక్రమ అమలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నకిరెకంటి రవి, తొలి మెట్టు నోడల్ అధికారి వసురాం, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అనుమల పూరి శ్రీనయ్య, మైలారపు వెంకన్న, ఆర్పీలు శ్రీదేవి, శ్రీనివాస్, జాకబ్, నాగయ్య, విజయ్, మామిడి సైదయ్య, వాహిద్, నాగు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో పార్లమెంట్‌ను జయప్రదం చేయాలిః ఏఐఎస్ఎఫ్

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 17:

ఈనెల 25వ తేదీన ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఛలో పార్లమెంట్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమావత్ శోభన్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం అనుముల మండలంలోని శ్రీకృష్ణ బీపీఈడీ, యంపీఈడీ కళాశాలల్లో ఛలో పార్లమెంట్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలోకి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తోందన్నారు. యువతకు స్ఫూర్తిదాయకమైన భగత్‌సింగ్, అంబేద్కర్, పెరియార్, నారాయణగురు వంటి వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల నుంచి తొలగించడం జరుగుతున్నదని, దీంతో పాటు దేశ చరిత్రను



వక్రీకరిస్తున్నారని ఆరోపించారు. ఈనెల 25వ తేదీన నిర్వహించే ఛలో పార్లమెంట్‌కు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాగార్జునసాగర్ డివిజన్ నాయకులు ఫర్షియా, రమేష్, స్వామి, బాలచందర్, సంజు, శేఖర్, సాయి, రవి పాల్గొన్నారు.

## ఘనంగా శివ స్వాముల పడి పూజ కార్యక్రమం

సూర్యాపేట, నవంబర్ 17 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని హైటెక్ బస్టాండ్ వెనక గల శ్రీ శ్రీ నగర్ లో జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగమంతుల స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ మద్ది శ్రీనివాస్ యాదవ్ శివ స్వామి నివాసంలో గురువారం శివ స్వాముల పడి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్, జిల్లా టిఆర్ఎస్ నాయకులు శ నగాని రాంబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివ గురుస్వాములు రాచకొండ దేవయ్య కోన ఎల్లయ్య స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు



నిర్వహించారు. అనంతరం స్వాములకు భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అన్ని మాలాధారణ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భర్తను జైలు నుంచి విడిపిస్తానని డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తి అరెస్టు

దేవరకొండ, నవంబర్ 17 ప్రభాతవార్త:

రేప్ కేసులో 20 రోజుల క్రితం జైలుకు వెళ్లిన తమ భర్తను విడిపిస్తానని డబ్బుల కోసం బెదిరింపులకు పాల్పడుతున్న సంఘటన గురువారం దేవరకొండ పోలీస్ స్టేషన్లో జరిగింది, ఎస్ఐ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ పట్టణం ఇస్లాంపూర్ కు చెందిన కొర్ర చంద్య(చందర్ లాలు) అనే వ్యక్తి, దేవరకొండ పట్టణం బిఎన్ఆర్ కాలనీకి చెందిన నాగిళ్ల కృష్ణవేణి దగ్గరకు వెళ్లి నేను నీ భర్తను జైలు నుంచి విడిపిస్తానని 2 లక్షల రూపాయలు ఒప్పందం చేసుకొని ముందుగా 10,000 రూపాయలు తీసుకోవడం జరిగింది, మరల ఆమె దగ్గరకు వెళ్లి డబ్బులు డిమాండ్ చేసి ఇవ్వకుంటే చంపేస్తానని బెదిరించడంతో భయాందోళనకు గురైన కృష్ణవేణి స్థానిక పోలీస్ స్టేషన్లో అతనిపై ఫిర్యాదు చేసింది, దీంతో నేరస్తుడైన కొర్ర చందు అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై తెలిపారు,

## అరుణోదయ మహాసభలు జయప్రదం చేయాలి

మోతె, నవంబర్ 17 ప్రభాతవార్త:

ఈ నెల 19, 20 తేదీల్లో మహబూబాబాద్ లో జరుగు రాష్ట్ర ఆరవ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు కాకి మోహన్ రెడ్డి అన్నారు గురువారం మోతె మండల కేంద్రంలో న్యూ డెమొక్రసీ కార్యకర్తలతో కలిసి అరుణోదయ మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిలభారత కిసాన్ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు



.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాజకీయ నాయకుల్లో అవినీతి స్వార్థం ఎక్కువైందన్నారు ప్రజా సమస్యల పరిష్కారంతో తెలంగాణ విఫలమైందన్నారు.

## ఆట పాటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం

ఆత్మకూరు (యస్), నవంబర్ 17 ప్రభాతవార్త:

ప్రభాతవార్త విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదవాలని నెమ్మికల్ సర్పంచ్ గంపల సతీష్ అన్నారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నెమ్మికల్ లో బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటలు, పాటలు, ఉపన్యాసపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్నా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే మెరుగైన బోధన ఉంటుంది అని స్పష్టం చేశారు. ఆట పాటల తో పాటు మానసిక ప్రశాంతత, ఉల్లాసం కలుగుతుందని వివరించారు. కళాశాలకు విధిగా క్రమం తప్పకుండ హాజరైన విధ్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని చెప్పారు. కళాశాల పూర్వ ఉద్యోగ విరమణ చేసిన అధ్యాపకులు డాక్టర్ గోవర్ధన, హమీద్ ఖాన్ లు



మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాల తో విద్యార్థులు ఇంటర్ మీడియట్ లో భవిష్యత్ కు బాటలు వేసుకోవాలన్నారు. అధ్యాపకుల సలహాలు సూచనలు పాటిస్తూ ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎంపి రాకెష్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంస్మరణ సభను విజయవంతం చేయాలి

నాగారం, నవంబర్ 17 ప్రభాతవార్త:

తెలంగాణ పోరాట యోధుల సంస్మరణ సభను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈనెల 22న వర్ధమానుకోట గ్రామంలో జరిగే తెలంగాణ పోరాట యోధుల సంస్మరణ సభకు నిరుద్యోగులు ప్రజా సంఘాలు యువకులు రైతులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు తెలంగాణ పోరాట ఉద్యమంలో పేద ప్రజల పక్షాన నిలబడిన ఉద్యమకారులను స్మరించుకుంటూ వారి గుర్తుగా సంస్మరణ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు .దేశంలో పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరల వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సిపిఎం పార్టీ నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, కడియం కుమార్, దేవరకొండ యాదగిరి, వంగాల లింగయ్య, పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి పోటీలకు అకాంక్ష విద్యార్థుల ఎంపిక

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 17:



ఈనెల 6వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా రాంపూర్ మోడల్ హైస్కూల్‌లో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సాఫ్ట్‌బాల్ సెలక్షన్‌లో హాలియా మున్సిపాలిటీలోని ఆకాంక్ష హైస్కూల్‌లకు చెందిన విద్యార్థులు చక్కని ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఎంపికైన విద్యార్థులు ఈనెల 18,19,20 తేదీలలో నిజామాబాద్ జిల్లా అర్మూర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులు బనావత్ సాయికుమార్, రమావత్ గణేష్, రమావత్ సునీల్, శివాజీలను గురువారం పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు, డైరెక్టర్లు ఉన్నం శ్రీనుబాబు, పేలపూడి బాలకృష్ణ, ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, మహ్మద్ కరీం, పీఈటీ అవుల చంద్రశేఖర్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు

## చవ్వాకుల రాజును పరామర్శించిన మాజీ సీఎల్పీ నేత జానా

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 17:



అనుముల మండలం పేరూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చవ్వాకుల రాజు తండ్రి చవ్వాకుల విశ్వనాథం అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి చవ్వాకుల రాజును పరామర్శించారు. ఈసందర్భంగా రాజు తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ కాకునూరి నారాయణగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పోదిల కృష్ణ, శాగం పెద్దిరెడ్డి, మజహర్ మొయినుద్దీన్, కుందూరు రాజేందర్‌రెడ్డి, పోషం శ్రీనివాస్‌గౌడ్, రిక్కల వెంకట్‌రెడ్డి, జానీపాషా, గౌస్, రావణ, శ్రీనివాస్‌యాదవ్, శ్రీను, కోట నాగిరెడ్డి, నకిరేకంటి సైదులు, అజ్గర్, యూసుఫ్, అజ్జు, సాజిద్, మదార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం అభినందనీయంః ఎమ్మెల్సీ

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 17:



అయ్యప్ప, అంజనేయస్వామి మాలలు ధరించిన భక్తులకు 40 రోజులు పాటు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. హాలియాలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో అఖిల భారత అయ్యప్ప సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా హనుమాన్ ఆలయంలోప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి స్వాములకు అన్నదానం వడ్డించారు. కార్యక్రమంలో మోహన్‌గురుస్వామి, ఎంపీపీలు అంగోతు భగవాన్‌నాయక్, సుమతిపురుషోత్తం, కొత్తపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ బాలునాయక్, గుంటుకమధు, అబ్దుల్ హలీం, అంజాద్‌ఖాన్, గౌరు శ్రీనాథ్, బాలు, అయ్యప్ప, హనుమాన్, శివ, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కాలనీలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తాం

కోదాడ రూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త

నేరరహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయని ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నేర రహిత సమాజ నిర్మాణంలో సిసి కెమెరాలు చాలా కీలకంగా పనిచేస్తాయన్నారు. పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి తమ విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కెమెరాల ఏర్పాటు ద్వారా ప్రతి ప్రాంతంలో నేరాలను అదుపు చేయవచ్చన్నారు. దొంగతనాలను నివారించే అవకాశం ఏర్పడుతుందన్నారు.




సిసి కెమెరాల ద్వారా ఎన్నో నేరాలను అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, ఎంపిపి కవితారెడ్డి, డాక్టర్ సుబ్బారావు, శ్రీపతిరెడ్డి, గురవయ్య, శరత్‌రెడ్డి, భాస్కర్‌రావు, రంగారావు, సిఐ శివశంకర్, చందు నాగేశ్వరరావు, మేదర లలిత, వంటిపులి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్ ఎగ్జిబిషన్‌లో వస్తువుల అమ్మకానికి ఎంపిక

నడిగూడెం, నవంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన శ్రీ సాయి గణేష్ స్వయం సహాయక సంఘం సరస్ ఎగ్జిబిషన్‌లో నిత్యావసర వస్తువుల అమ్మకానికి ఎంపికైంది. జిల్లా పరిధిలో ఈ ఒక్క సంఘమే ఎంపిక కావడం విశేషం. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే సరస్ ఎగ్జిబిషన్‌లో నాణ్యమైన కల్తీ లేని స్వచ్ఛమైన నిత్యావసర వస్తువుల అమ్మకానికి ఎంపిక చేశారు. సంఘ సభ్యురాలు కాసాని విమల కుమారి వెంకటేశ్వర్లు ఈ ఎగ్జిబిషన్‌కు హాజరై ధనియాలు, కారం, అల్లం, చిరు ధాన్యాలు తదితర నిత్యావసర వస్తువులు ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసి అమ్మారు. స్త్రీ నిధి, బ్యాంకుల నుండి రుణాలను తీసుకుని స్వంతంగా వస్తువులను తయారు చేశారు. దీంతో ఆర్థికంగా బలోపేతం కావచ్చని ఎపిఎం రామలక్ష్మి తెలిపారు. జిల్లాలో ఒక్క సంఘాన్నే ఎగ్జిబిషన్‌కు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా సెర్ప్‌కు పూర్తి స్థాయి వివరాలు పంపిన నేపథ్యంలో సంఘాన్ని ఎంపిక చేసి నాణ్యమైన వస్తువులు



అమ్మే అవకాశం కలిగింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

అనంతగిరి, నవంబర్ 17 ప్రభాతవార్త

డిసెంబర్ 1 నుండి 3వ తేదీ వరకు నిజామాబాద్‌లో జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర 22వ మహాసభల పోస్టర్లను పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోలేబోయిన కిరణ్, ఎం. చందర్‌రావులు ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పిడిఎస్‌యు చరిత్ర అంతా పోరాటాల చరిత్ర అన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి కనబడుతూ దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా కొనసాగుతుందన్నారు. 1972లో ఉస్మానియా యూనివర్సిటీలో కామ్రేడ్ జార్జిరెడ్డి నాయకత్వాన ఆవిర్భవించిన పిడిఎస్‌యు గత 50 ఏళ్లలో అనేక పోరాటాలను నిర్మించిందని తెలిపారు. విద్యా కాషాయీకరణ. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు నిర్వహించిందన్నారు. దేశంలో బిజెపి



ప్రభుత్వం, రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వాలను అనుసరిస్తున్న ఫాసిస్టు, నిరంకుశ, నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా పిడిఎస్‌యు బలమైన పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. గత ఉద్యమాలను సమీక్షించుకుని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించడానికి డిసెంబర్ 1 నుండి 3వ తేదీ వరకు జరిగే పిడిఎస్‌యు పిడిఎస్‌యు 22వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు మురళి, రాము, మహేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధి అంతర్‌కళాశాల విజేత ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్

భువనగిరి, నవంబర్ 17 ప్రభాతవార్త :

ఈ నెల 15,16 తేదిల్లో మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం నల్లగొండ వారు నిర్వహించిన అంతర్‌కళాశాల బాలుర వాలిబాల్ పోటీల్లో లక్ష్మి నర్సింహస్వామి కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతి పొందారు. అలాగే ఎం.గణేష్, డి.అరుణ్‌లు దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయ స్థాయిలో మహాత్మా గాంధి విశ్వవిద్యాలయం తరపున స్థానం పొందారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.రమేష్, అధ్యాపకులు పాండు



రంగం, క్రిడాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు కె.కిష్టయ్య, టి.బాల్‌రెడ్డి, ఎన్.సత్యనారాయణ, కె.బాల్‌రాజ్, ఎన్.సుదా, ఆర్.లక్ష్మిలత, స్నేహలత, శివప్రసాద్, శశికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

భువనగిరి, నవంబర్ 17 ప్రభాతవార్త :



భువనగిరి మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో నిరుపేత కుటుంబానికి చెందిన ఎస్.కె గౌసియా ఇటీవల మృతిచెందగా టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ తన సొంత నిధులతో రూ.2500, 25 కేజీలు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజ్‌పూర్ గ్రామ సర్పంచ్ సురేష్, ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె యాకూబ్, నాయకులు ఎస్కె హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల సాదనకై ఉద్యమించాలి

గుండాల, నవంబర్ 17 ప్రభాతవార్త :

కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటియుసి జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండి.ఇమ్రాన్‌లు పిలుపునిచ్చారు. గురువారం వారు మండల కేంద్రంలో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ నిర్వహించిన బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను పాలకవర్గాలు రద్దు చేసే కుట్రలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆది సాయన్న, ఎర్ర సీమోను, గుర్రం మోహన్‌రెడ్డి, పులి నర్సయ్య, ఉప్పుల కొమురయ్య, స్వామి, చంద్రయ్య, కృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీవోగా భాధ్యతలు చేపట్టిన జగదీష్

అనంతగిరి, నవంబర్ 17 ప్రభాతవార్త

అనంతగిరి ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నియామకమైన జగదీష్ గురువార ం మండల పరిషత్ కార్యాలయంలో భాద్యతలు చేపట్టారు. చింతలపాలెం నుండి బదిలీపై జగదీష్ ఇక్కడకు వచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండల సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుర్చీలు, ఫ్యాన్లు బహుకరణ

నడిగూడెం, నవంబర్ 17 ప్రభాతవార్త



మండలంలోని బృందావనపురం గ్రామ అంగన్‌వాడీ కేంద్రానికి దాత కంభంపాటి సత్యం ముందుకు వచ్చి కుర్చీలు, ఫ్యాన్లు, బ్లాక్ బోర్డులను గురువారం బహుకరించారు. ఈ సందర్బంగా దాతను ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య ఎంపిటిసి గోలి సునీత సన్మానించారు. దాతల సహకారం మరువ లేనిదన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని అంద జేస్తున్నందున వినియోగించుకోవాలన్నారు. పిల్లలను కేంద్రాల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ స్వరూపారాణి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

అనంతగిరి, నవంబర్ 17 ప్రభాతవార్త



మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ బుర్రా రజిత, ఎపిఎం లక్ష్మి, ఎవో అందె సతీష్, కొల్లు సుబ్బారావు, పిఎసిఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## రాహుల్‌ను కలిసిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి

భువనగిరి, నవంబర్ 17 ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధితో కలిసి అడుగులో అడుగు వేస్తూ జిల్లా యువజన కాం గ్రెస్ ప్రదాన కార్యదర్శి కాకునూరి మహేందర్ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ యువజన మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడానికి కృషి చేయాలన్నారు. అలాగే ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరుద్యోగ బృతి కోసం, ఉద్యోగాల కోసం, ప్రభుత్వంతో పోరాటం చేయాలన్నారు.

## రామలింగేశ్వరునికి లక్ష పుష్పార్చన

*నార్కట్‌పల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త*

హరిహరులకు ప్రీతిపాత్రమైన కార్తీక మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో గల శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి నిత్యాభిషేకముల అనంతరం భక్తుల సహకారంతో లక్ష పుష్పార్చనను ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ కళ్యాణి,ఆధ్వర్యంలో నిర్వహించారు.దాతల సహకారంతో పుష్పాలను సమకూర్చగా భక్తులు అత్యంత భకిత శ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొని తమ భజనలు స్తోత్రాలతో స్వామి వారిని కొలుచుకున్నారు.ప్రతీ రోజు తెల్లవారుఝామునే స్వామి వారికి ఆకాశదీపం, గణపతి, రామలింగేశ్వర స్వామికి పంచామృతాభిషేకములు నిర్వహిస్తూ కార్తీక మాసోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ నెల 22 వరకు కార్తీక మాసోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, ఎంపిటిసి ఉంద్ర భాగ్యమ్మ, వడ్డెగోని నాగమణి, గంప కవిత భూషణ్,



కర్నాటి రమాదేవి, పద్మ, భాగ్యమ్మ, రాజేశ్వరి, నర్సమ్మ, సుజాత, భారతమ్మ, పద్మ, గర్దాసు వెంకన్న, చొల్లేటి శ్రీనివాసాచారి, మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణకు అభిమానుల ఘననివాళులు

*నార్కట్‌పల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త*

సూపర్‌స్టార్ నటశేఖర ఘట్టమనేని శివరామ కృష్ణ మృతి పట్ల ఆయన అభిమానులు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు.ఎన్నో సంవత్సరాలుగా తెలుగు సినీ వినీలాకాశంలో ధృవతారలా వెలసిన ఆయన ఇక లేరనే విషయాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు.బుధవారం మండలంలోని కృష్ణ అభిమానులు స్థానిక నల్లగొండ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి కొవ్వత్తులతో ఆయనకు ఘన నివాళులు అర్పించారు.చిత్రపరిశ్రమలో విప్లవాత్మకమైన మార్పులకు నాంది చుట్టి ప్రేక్షకుల హృదయాలలో చిరస్మరణీయులుగా నిలిచిన ఆయనకు తమ జ్ఞాపకాలలో ఏనాడూ మరణం ఉండదని, 10 నెలల వ్యవధిలోనే కుటుంబ పెద్దలు ముగ్గురినీ పోగొట్టుకుని పుట్టెడు దు:ఖంలో ఉన్న మహేశ్ బాబుకు భగవంతుడు మనోధైర్యాన్ని కలిగించాలని ప్రార్ధిస్తున్నామని మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ అన్నారు.కార్యక్రమంలో మాజి ఎంపిటిసి ఐతరాజు యాదయ్య, కంబాలపల్లి మల్లేష్, యాదవ సంఘం నాయకుడు జెనిగె కనకయ్య,పాల్వాయి ప్రసాద్, అర్ధం శ్రీను, బండారు రాంబాబు,



జాని, కందగట్ల శ్రీనివాసులు, మాదాసు నర్సింహ్మా, గర్దాసు వెంకన్న, సిలిగిరెడ్డి వెంకట్ రెడ్డి, సి.హెచ్ కృష్ణ, తీగల వెంకటేశ్వర్లు, దుబ్బాక శ్రీధర్, జెనిగె పర్వతాలు, ఐలయ్య, తెలుసూరు నర్సింహ్మా, జాల సైదులు, ముంత నర్సింహ్మా, జెనిగె పర్వతాలు, సంజీవరెడ్డి,రంగా లక్ష్మీనారాయణ, గర్రె వెంకన్న,మరియు స్థానికులు,కృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార లోపం లేకుండా చూడాలి

*నార్కట్‌పల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త*

మండలంలోని చిన్నారులకు, బాలింతలకు పౌష్టికాహార లోపం లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని నార్కట్‌పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయి మాట్లాడారు.కార్యక్రమంలో భాగంగా ఎన్‌హెచ్‌టిఎస్ ఆప్ ఎలా ఉపయోగించాలో, ఎస్ఎస్ఎఫ్‌పి పిల్లలు ఎవరైనా పోషకాహార లోపానికి గురైన పిల్లలకు బాలామృతం, పసి పిల్లలకు ఫీడింగ్ అందించే విషయంలో టీచర్లకు శిక్షణ కార్యక్రమంలో బాగంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో మౌళిక వసతుల కల్పన -టాయిలెట్స్, మైనర్ రిపేర్లు, విద్యుత్ మీటర్లు అదే విధంగా మేజర్ అవసరాలైన పర్మినెంట్ బిల్డింగ్ వంటి సదుపాయాలను కల్పిస్తానని హామీ ఇచ్చారు.వితంతువులు, వృధ్ధులు అయిన అంగన్‌వాడీ టీచర్లు ఆయాలకు పెన్షన్ విషయంలో కార్యదర్శులతో వారి



దరఖాస్తులను వెంటనే తీసుకోవాలని ఆదేశించారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కోట సరిత, అంజలి, ప్రేమ్ సాగర్, మండలంలోని అన్ని గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## విద్యార్థుల వికాసానికి తొలిమెట్టు ఎంతో దోహదకరం

*నార్కట్‌పల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త*

ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న తొలిమెట్టు కార్యక్రమం ఎంతో లాభదాయకమని నల్లగొండ జిల్లా విద్యాశాఖాధికారి బి.భిక్షపతి అన్నారు.శుక్రవారం నార్కెట్‌పల్లి మండలంలోని అక్కెనపల్లి కాంప్లెక్స్ సమావేశానికి ఆయన హాజరయి పరిశీలించారు.సమావేశంలో ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎఫ్.ఎల్.ఎన్ తొలిమెట్టు యొక్క ప్రాముఖ్యతను వివరించారు అదే విధంగా విద్యార్థుల హాజరు శాతాన్ని ఎలా పెంపొందించాలో సూచించారు.అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించి ఎజెన్సీల పని తీరును, మెనూను గురించి అడిగి



తెలుసుకున్నారు.విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని స్వీకరించారు.కారక్రమంలో మండల విధ్యాధికారి, సంబంధిత సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి నిరుపేదలకు వరం

*గరిడేపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త*

సిఎం సహాయనిధి పథకం నిరుపేదలకు వరంలాంటిదని టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో సిఎం సహాయనిధి పథకం ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులైన మోతూ కరి వెంకటేశ్వర్లుకు రూ.50 వేలు, రావుల జ్యోతిలకు రూ.22 వేల విలువగల చెక్కులను ఆయనపలువురు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత వ్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. పేద ప్రజల అవసరాలను తీరుస్తున్న ఎమ్మెలే ్య శానంపూడి సైదిరెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక కరు టిఆర్ఎస్ పార్టీకి ఆకర్షితులై పని చేయాలన్నారు. దేశవా ్యప్తంగా బిఆర్ఎస్ ప్రజాదరణ పొందుతుందనా ్నరు.



ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, మాజీ జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి, గ్రామశాఖ అధ్య క్షుడు ప్రదాని సైదులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కడప ఇసాక్, ఎస్టీసెల్ నాయకులు మన్నెం రాంరెడ్డి,ఒడ వెంకటరెడ్డి, విదా ్యకమిటి చైర్మన్ కానుగు నరేష్‌లు పాల్గొనా ్నరు.

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవం

*గరిడేపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త*



మండలంలోని కీతవారిగూడెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-2లో బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగానిర్వహించారు. దినోత్సవంలో భాగంగా అంగన్వాడి టీచర్ పిల్లలకు వివిధ వేషధారణలు వేయించి దినోత్సవాన్నినిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ యల్లావుల మల్లమ్మ,గ్రామస్థులు పాల్గొన్నారు.

## టిడిపి నూతన అధ్యక్షుడిని కలిసిన లింగారెడ్డి

*గరిడేపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త*



హైద్రాబాద్‌లోని ఎన్‌టిఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన కాసాని జ్ఞానేశ్వర్‌ను టిడిపి మండల ప్రదాన కార్యదర్శి పాతకోటి లింగారెడ్డి కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని స్వామివారికి నిత్య కళ్యాణం గురువారం కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. అనంత రం స్వామివారి నిత్య కళ్యాణాన్ని అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. కళా ్యణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెనూ ్నరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో సిరికొండ నవీన్, అర్చకులు కృష్ణమాచార్యులు, పద్మనాభాచారు ్యలు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇఎస్ఐ హెల్త్‌కార్డు మంజూరు చేయాలి

*నేరేడుచర్లరూరల్ నవంబర్ 17 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో వివిధ పత్రికలలో టివి, మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇఎస్ఐ, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని జర్నలిస్టుల సంఘం రాష్ట్ర నాయకులు నర్సింహస్వామి, దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, అలకా సైదిరెడ్డిలు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత ్వం అని ్న రాజకీయ పార్టీలు జర ్నలిస్టులకు ఇఎస్ఐ కార్డును ఎని ్నకల మేనిఫెస్టోలో చేర్చి అందించాలని వారు కోరారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అగ్రనేత అసంఘటిత రంగ కార్మికులకు ఇఎస్ఐ కారు ్డ మంజూరు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం నాయకులు పారేపల్లి సుధీర్, ఈగా శ్రీనివాసరావు, మానుకొండ రాంరెడ్డి, యుగంధర్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు రాగిజావ పంపిణి

భూదాన్‌పోచంపల్లి రూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త :
మండలంలోని పెద్దగూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ సౌజన్యంతో పాఠశాలలో ప్రతిరోజు ఉదయం పూట విద్యార్థులు రాగిజావ పంపిణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు, ఉపాధ్యాయుల నియామకం, అల్పాహారం విద్యా ర్థులకు అందించే బాధ్యత ప్రతీ ఒక్కరికి ఉండాలని అన్నారు. ముఖ్యకంగా ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని తన సహాయం అందిస్తానని తెలిపారు. పెద్దగూడెం పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండగా స్థానిక ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి ముగ్గురు ఉపాధ్యాయులకు నెలకు రూ.10 వేల చొప్పున ప్రతీ



నెల రూ.30 వేలు ఇచ్చి ఉపాధ్యాయులను నియమించి విద్యను అందించడం గొప్ప కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, సర్పంచ్ మన్నె పద్మారెడ్డి, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పక్కీరు సుధాకర్‌రెడ్డి, కాసుల బాల్‌రాజు, కన్నెమోని దానయ్య, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకంరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆద్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

భువనగిరి, నవంబర్ 17 ప్రభాతవార్త :
పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గంజ్‌నందు గురువారం రోటరీ క్లబ్ భువనగిరి సెంటర్ అండ్ సుమంత్ కంటి ఆస్పత్రి భువనగిరి సంయుక్త ఆద్వర్యంలో విద్యార్థులకు ఉచిత మెగా కంటి వైద్య శిభిరం 3150 రోటర్లీ జిల్లా గవర్నర్ తాళ్ల రాజశేఖర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి రోటరీ క్లబ్ ముందుంటుందన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి కె.నారాయణరెడ్డి మాట్లాడుతూ రోటరీ లిటరీస్ ప్రోగ్రాంను అభినందించారు. గంజ్ హైస్కూల్ బిల్డింగ్ నిర్మాణదాత తిరునగరి రంగయ్య మాట్లాడుతూ వచ్చే 10వ తరగతి పరీక్షల్లో 10/10 మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు రూ.10 వేలు బహుమతిగా ఇస్తానని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమంత్‌రెడ్డి ఆద్వర్యంలో 300 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బచ్చు లక్ష్మినారాయణ, రోటరీ క్లబ్ అధ్యక్షులు సద్ది



వెంకట్‌రెడ్డి, డాక్టర్ ఎంపాల బుచ్చిరెడ్డి, గడ్డం జ్ఞానప్రకాష్‌రెడ్డి, వైద్య శిభిరాల నిర్వహణ కన్వీనర్ గుస్స రమేష్, క్లబ్ సెక్రెటరీ పక్కీరు కొండల్‌రెడ్డి, జిల్లాల కొండల్‌రెడ్డి, డాక్టర్ వనపర్తి మోహన్, ఎండి.అనీఫ్ మెమన్, ఎస్.ఉపెందర్, కోళ్ల దుర్గాభవాణి, ప్రదానోపాద్యాయులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల కోసం ప్రత్యేక శిభిరం

భువనగిరి టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త :
యాదాద్రి భువనగిరి జిల్లాలోని వైఎస్ఆర్ గార్డెన్స్‌లో ఆర్టిఫిషియల్ లింబ్స్ మానుఫాక్చరింగ్ కార్పోరేషన్ మరియు సమగ్ర శిక్ష తెలంగాణ వారి ఆద్వర్యంలో బడిఈడు వయస్సు గల దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రత్యేక శిభిరం నిర్వహించారు. దీనిలో భాగంగా దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన పరికరాల గుర్తింపు మరియు నిర్ధారణ నిర్వహించారు. అలింకో నుండి ముగ్గురు వైద్యులు స్థానిక ఏరియా వైద్యశాల నుండి డాక్టర్ శ్రీనివాస్ ఈ శిభిరంలో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడీషనల్ కలెక్టర్ దీపక్ తివారిలు విచ్చేసి క్యాంపు వివరాలు తెలుసుకుని దివ్యాంగుల విద్యార్థులకు అవసరమైన నైపుణ్య పరికరాలు అందించాలని సూచించారు. ఈ శిభిరానికి జిల్లాలోని వివిద మండలాల



నుండి 360 మంది దివ్యాంగ విద్యార్థులకు రిజిస్ట్రేషన్ చేసుకుని ఉన్నారు. దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు, జిల్లా విద్యా శాఖ అధికారి కె.నారాయణరెడ్డి, ఐఈ కోఆర్డినేటర్ కె.జోసెఫ్, మండల విద్యాధికారి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో వ్యక్తిత్వ వికాసం అంశంపై సమావేశం

భువనగిరి టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త :




55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నేడు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై సమావేశం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ కమిటి చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ అద్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాలకుర్తి రాంమూర్తి హాజరై మాట్లాడుతూ చదువు, విజ్ఞానం, విద్య మన సంస్కారాన్ని పెంచుతుందన్నారు. ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరుకోవడానికి మన ఆలోచన విదానమే ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరూ ఒక లక్షా య్ని నిర్దేశించుకుని లక్ష్యాన్ని చేరగలను అనే దృక్పదంతో ముందుకు సాగాలన్నారు. రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ ఎల్లప్పుడూ తల్లికి, తండ్రికి, గురువుకు రుణపడి ఉండాలని, విజయాలతో పాటు వినయాలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలేశ్వర్, గ్రంథ పాలకులు టి.మదుసూదన్‌రెడ్డి, గ్రంథాలయ ఉద్యోగులు సిహెచ్ రుకోదర్, టి.యాదగిరి, స్వామి, కావ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

అడ్డగూడూర్, నవంబర్ 17 ప్రభాతవార్త :
ఈ నెల 23వ తేదిన భువనగిరిలో జరిగే సిఐటియు 3వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి దాసరి పాండు అడ్డగూడూర్‌లో కరపత్రం విడుదల చేసి పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా హమాలి కార్మికుల ఉన్న సమస్యలను హమాలి సంక్షేమ బోర్డు



విస్మరించిందని, రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేయాలని, కనీసం హమాలిలకు ఇవ్వాల్సిన రెండు జతల యూనిఫామ్‌లు, బెల్లం నీళ్లను పనిచేసేచోట ఇవ్వకుండా కేవలం కూలీలుగా మాత్రమే చూస్తున్నారని సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుర్రు అనీల్‌కుమార్, హమాలి కార్మికులు సుశాంక్, బియాన్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు వెంకటేశ్వర్లుపై దాడి అమానుషం

మోత్కూర్, నవంబర్ 17 ప్రభాతవార్త :
దళితబంధు పథకంలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని సూర్యపేట జిల్లా తిరుమలగిరి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బైరగోని వెంకటేశ్వర్లుపై గుర్తు తెలియని వ్యక్తులు అకారణంగా దాడి చేయడం అమానుషమని బిసి రిజర్వేషన్ సాధన సమితి ఆద్వర్యంలో గురువారం మోత్కూర్ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్షరమే ఆయుదంగా సమాజంలో జరుగుతున్న అవినీతిని కలమెతున్న జర్నలిస్టు వెంకటేశ్వర్లుపై దాడిని బిసి రిజర్వేషన్ సాధన సమితి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని రాష్ట్ర వ్యవస్థాపక అద్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. దళితబందు పథకంపై కథనాలు రాసిన జర్నలిస్టులపై దాడిచేసిన వ్యక్తులను వెంటనే వెంటనే అరెస్టు చేసి విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పనకబండ మాజి సర్పంచ్ సూదగాని పాండు, బిసి సంఘం నాయకులు నిలిగొండ లక్ష్మణ్, గంజి సత్తయ్య, కూరెళ్ల శ్రీరాములు, దేవర శ్రీశైలం, పురుగుల మారయ్య, లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి కోమటిరెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

అడ్డగూడూర్, నవంబర్ 17 ప్రభాతవార్త :
ఇటీవల మునుగోడు ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేశాడని, కాంగ్రెస్ పార్టీ నుండి అదిష్టానం సస్పెండ్ చేయాలని అడ్డగూడూర్ కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు పోలెబోయిన లింగయ్య యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో తీర్మాణం చేసినట్లు ఈ తీర్మాణాన్ని జిల్లా, రాష్ట్ర కమిటీలకు పంపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పెండెల బారతమ్మ, మండల బిసిసెల్ అధ్యక్షులు పురుగుల మల్లేశ్ యాదవ్, మండల కిసాన్‌సెల్ అద్యక్షులు బొనుగ వెంకట్‌రెడ్డి, మాజి మార్కెట్ డైరెక్టర్ బాల్‌రాజు, కడారి యాదయ్య, మాజి సర్పంచ్ కడారి యాదయ్య, మల్లేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన సిపిఐ నాయకులు

అడ్డగూడూర్, నవంబర్ 17 ప్రభాతవార్త :



మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన మారబోయిన కుమార్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను సిపిఐ రాష్ట్ర నాయకులు చేడె చంద్రయ్య, మండల కార్యదర్శి చేడె బిక్షమయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు చీమల వెంకటరాములు పరామర్శించి రూ.5000 ఆర్ధిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్‌లో ఎలాంటి ఆపద వచ్చినా ఆ కుటుంబాన్ని ఎల్లవేళలా ఆదుకుంటామని తెలిపారు.

# యాదిరెడ్డి కుటుంబానికి ఆర్ధిక సహాయం

మోటకొండూర్, నవంబర్ 17 ప్రభాతవార్త :



మండల పరిధిలోని కదిరేనిగూడెం గ్రామానికి చెందిన మేకల యాదిరెడ్డి అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని నాంచారిపేట గ్రామవాసి సుప్రజా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ గౌడ్ గురువారం పరామర్శించి కుటుంబానికి రూ.10 వేలు ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేముల పాండు, పైళ్ళ మల్లారెడ్డి, సామ ఇంద్రారెడ్డి, సత్యనారాయణ శర్మ, పైళ్ల విటల్‌రెడ్డి, వెంకన్న, అమరేందర్, సత్యనారాయణ, సతీష్, యాదగిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రేపు బిజెపి నియోజవర్గ స్థాయి సమావేశం

మిర్యాలగూడ అర్బన్, నవంబర్ 17 ప్రభాతవార్త
ఈనెల 19న భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పార్టీ అసెంబ్లీ కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్‌నాయక్ తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి అసెంబ్లీ ప్రభారి లచ్చిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డిలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలన్నారు.

## దశదిన కర్మకు హాజరైన మంత్రి

ఆత్మకూర్(ఎం), నవంబర్ 17 ప్రభాతవార్త :



మాజి ఎమ్మెల్యే టిఆర్ఎస్ నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ తండ్రి బూడిద సోమయ్య దశదిన కర్మకు రాష్ట్ర మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా బూడిద సోమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జెడ్పిచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, మాజి ఎంపి పొన్నం ప్రభాకర్, మాజి మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, రాంరెడ్డి నరోత్తంరెడ్డి, దాసోజు శ్రవణ్, పాల్వాయి శ్రవంతి, అఖిల పక్ష నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హాస్టళ్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

ఆత్మకూర్(ఎం), నవంబర్ 17 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని బాలుర, బాలికల వసతి గృహాలను, కస్తుర్బా పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టళ్లలో ఉన్న వసతులను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వార్డెన్‌లను ఆదేశించారు. డ్రైనేజి నీరు బయటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు అందుబాటులో ఉండాలని వార్డెన్‌లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి జైపాల్‌రెడ్డి, బిసి సంక్షేమ అధికారి యాదయ్య, ఎంపిడిఓ యాదగిరి, ఎంపిఓ పద్మావతి, సర్పంచ్ జె.నరేష్, ఎంపిటిసి యాస కవిత తదితరులు ఉన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన హరిశంకర్ గౌడ్

మోటకొండూర్, నవంబర్ 17 ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి పార్లమెంట్ కోర్ కమిటి సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల బొగ్గుగనుల శాఖ మంత్రి ప్రహల్లాద్ జోషి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, భువనగిరి మాజి పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావులను బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పలు సమస్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బూర మల్సూర్, నల్లమాస రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గుర్తింపు పొందుటకు ట్రాన్స్ జండర్లకు అవకాశం

భువనగిరి, నవంబర్ 17 ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా ట్రాన్స్ జండర్లు ఎవరైనా వ్యక్తులు ఉంటే తమ జాతీయ గుర్తింపు పత్రం పొందుటకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు సమర్పించాలని జిల్లా మహిళా శివు సంక్షేమ అదికారి కృష్ణవేణి గురువారం ఒకప్రకటనలో తెలిపారు. అలాగే ఎవరైనా గుర్తింపు పత్రం పొంది ఉన్నారో వారు లింగ మార్పిడి వ్యక్తుల సామాజిక, ఆర్థిక అభ్యున్నతి కోసం ఆర్థిక పుణరావాస పథకం కొరకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కాబట్టి జాతీయ గుర్తింపు పత్రం కొలిగి ఉండి ఆసక్తి, అర్హత కలిగిన ట్రాన్స్ జండర్ వ్యక్తులు జిల్లా సంక్షేమ అదికారి మహిళా, పిల్లల, వికలాంగుల, వయోవృద్దుల శాఖను సమర్పించాలని తెలిపారు.

# మున్సిపల్ అభివృద్దే తమ ధ్యేయం : ఎమ్మెల్యే

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త :పోచంపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా రాగి జావ పంపిణి చేశారు. పౌష్టికాహార లోపం వల్ల విద్యార్థులు చదువులో రాణించలేకపోతారని, పెరుగుదల లోపిస్తుందని పౌషికాహారం అయిన రాగిజావను అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం పురపాలక కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శకుంస్థాపన చేశారు. డిఎంఎఫ్ నిదుల ద్వారా 5వ వార్డులో 10 లక్షల వ్యయంతో బిసి కమ్యునీటి హాల్, 7వ వార్డులో రూ.5 లక్షల వ్యయంతో బిసి కమ్యునిటీ హాల్, 9వ వార్డులో



రూ.5 లక్షల వ్యయంతో బిసి కమ్యునిటి హాల్, 10వ వార్డులో రూ.5 లక్షల వ్యయంతో బిసి మహిళా కమ్యునిటీ హాల్, 11వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతో అంగన్వాడి భవనం, 12వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతో అంగన్‌వాడి భవనం, 12వ వార్డులో రూ.5 లక్షలతో ఎస్సి కమ్యూనిటి హాల్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బాలాజి ఫంక్షన్ హాల్‌లో 31 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, మున్సిపల్ కమీ షనర్ బాస్కర్‌రెడ్డి, ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పి టిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపిపి పాక వెంకటేశం, తహ శీల్దార్ వీరాబాయి, వైస్ చైర్మన్ బాతిక లింగస్వామి, కౌన్సి లర్లు కొంగరి కృష్ణ, పెద్దల చక్రపాణి, సామల మల్లారెడ్డి, కర్ణాటి రవీందర్, గుండు మధు, కుడికాల అఖిల, మోటె రజిత, అజహార్, మార్కెట్ కమిటి డైరెక్టర్ నోముల మాధవరెడ్డి, దొడ్డమోని చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## మండలం ఏర్పాటుకై కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

భువనగిరి టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లాలోని రాజపేట మండలం రఘునాథపురం మండలంగా ఏర్పాటుకై 100 రోజుల నుండి ఆమరణ దీక్ష చేపడుతున్న గ్రామస్తులు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. రఘునాథపురం మండలం ఏర్పాటు కోసం పొట్టిమర్రి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 95వ రోజుకు చేరుకుని శతకానికి దగ్గరగా చేరాయి ఈ సందర్భంగా రాజపేట మండలంలోని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో కలిసి దీక్షా శిభిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రఘునాథపురం మండల కేంద్రం ఏర్పాటుకు కావాల్సిన అన్ని అర్హతలు, వసతులు, ఆదాయ వనరులతో పాటు వైశాల్యం కూడా కలిగి ఉందని, అన్న సదుపాయాలు ఉన్న రఘునాథపురం గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు



చేయడం న్యాయమైనది అన్నారు. గ్రామం కంటే ఎన్నో చిన్న గ్రామాలు మండల కేంద్రంగా ఏర్పడినా ప్రస్తుతం మండల కేంద్రానికి 12 కిలోమీటర్ల దూరంలో ఉండి 14 గ్రామాల ప్రజల కూడలిగా ఉన్న రఘునాథపురం గ్రామాన్ని మండల కేంద్రం ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమన్నారు.

## అనుమానితులు కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

భువనగిరి, నవంబర్ 17 ప్రభాతవార్త :



గొర్ల మంద వద్ద అనుమానితులు కనబడిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని రూరల్ ఎస్సై హెచ్.రాఘవేందర్ గౌడ్ తెలిపారు. మండలంలోని రాయగిరి గ్రామంలో జిఎంపిఎస్ మండల కమిటి ఆద్వర్యంలో దొంగతనాల పై గొర్రెల కాపరులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ గొర్రెల కాపరులు ఒకే దగ్గర షెడ్లను ఏర్పాటు చేసుకోవాలని ఇటీవల జరిగిన దొంగతనాలపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఐదు, ఆరుగురు కలిసి ఒకే ప్రాంతం వద్ద గొర్ల మందలు ఏర్పాటు చేసుకుని, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే గొర్రెల మందల వద్ద కుక్కలను పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం, కార్యదర్శి సత్యనారాయణ, మండల కార్యదర్శి పాక జహంగీర్, మండల అద్యక్షులు దేవునూరి బాలయ్య, మన్నెబోయిన రాజలింగం, ఎల్లంల వెంకటేశ్, తెల్జీరు మల్లేశ్, మన్నెబోయిన అయిలయ్య, బాలరాజు, మచ్చ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

గుండాల, నవంబర్ 17 ప్రభాతవార్త :

మండలంలోని తుర్కలాషపురం గ్రామంలో ఇటీవల గుండెపోటుతో చనిపోయిన పొన్నగాని జానమ్మ కుటుంబానికి స్థానిక ఎంపిటిసి కొర్న నరేష్ రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జక్కుల లింగస్వామి యాదవ్, సింగిల్‌విండో డైరెక్టర్ పొన్నగాని అంజయ్య గౌడ్, నాయకులు కారుపోతుల లింగస్వామి, పొన్నగాని యాదగిరి, నర్సయ్య, శీల రమేష్, నాగన్న, సిలివేరు ప్రవీణ్, రాములు, జక్కుల అవిలయ్య, అయిలేష్, వంగూరి గణేష్, మొగులయ్య పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేయాలని కేంద్రమంత్రికి వినతి

గుండాల, నవంబర్ 17 ప్రభాతవార్త :



జిల్లాకే మారుమూల ప్రాంతమైన పెద్దపడిశాల గ్రామంలో పక్కా సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ స్థానిక సర్పంచ్ రావుల మల్లేశం కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి ప్రహల్లాద్ వెంకటేశ్ జోషికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సమక్ష్యంలో రాష్ట్ర స్థాయి బిజెపి నాయకులు కలిసి బండి సంజయ్ పాదయాత్రలో చురుకైన పాత్ర పోశించారని ఈ సందర్భంగా టిఆర్ఎస్ నేతలు చేసిన దాడిలో గాయపడ్డారని కేంద్రమంత్రికి వివరించగా తక్షణమే సానుకూలంగా స్పందించారు. సర్పంచ్ ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్న పనులకు నిధులను మంజూరు చేస్తానని కేంద్రమంత్రి హామి ఇచ్చారు. ఆయన వెంట సోషల్ మీడియా ఇంచార్జ్ రనమల్ల మదుకర్‌రెడ్డి ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, నవంబర్ 17 ప్రభాతవార్త

చౌటుప్పల్‌కు చెందిన పాలకుర్ల శివయ్యగౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో బొల్లెపల్లి గ్రామానికి చెందిన పాండాల కల్పన భర్త బాలక్రిష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆ కుటుంబానికి సమకూర్చిన రూ.4 వేల ఆర్థిక సహాయంను గురువారం మృతుడి కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురళి అందజేశారు. పిల్లల చదువు కోసం సైతం ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎన్.లింగనాథ్, ఎన్.కావ్య, ఎం.శిరీష తదితరులున్నారు.

# విద్య ద్వారానే సామాజిక మార్పు

**- ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా**

**ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేస్తున్న ప్రభుత్వం**

*చింతపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త*

నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేస్తుందని విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమనే ఉద్ధేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ ఎసీస్, ఎస్టీ, బీసి మైనార్టీ వర్గాల విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం చింతపల్లి మండలపరిధిలోని తీదేడు గ్రామంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు జడ్పిటిసి నిధుల నుండి మంజూరైన సైన్స్ ల్యాబ్ పరికరాలను విద్యార్థులకు ఎమ్మెల్యే రవీంద్రకుమార్, జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్య బలోపేతానికి కృషి చేస్తుందని, విద్యార్థులుఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని సైన్స్ పరికరాలతో ప్రయోగాలు చేస్తూ పాఠశాలను రాష్ట్రస్థాయిలో నిలబెట్టాలని పేర్కొనాన్నరు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. అదే విదంగా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలను ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థికి రూ.1 లక్ష 20 వేలను ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా తెలంగాణప్రభుత్వం తన సత్తాను చాటుకుటుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలనాన్నరు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల ఏరాపటుతో విద్యార్థులకు బంగాఉ బాట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ శిశుసంక్షేమ శాఖ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు వై.శరత్ యామిని, సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ దరణపతి రమణరావు, ఎంపిటిసి బూరుగు ధనమ్మ, మండలపార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, పొనగంటి గోవర్ధనాచారి, మర్రు రామారావు, గంటెల ఆంజనేయులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పాల్గొన్నారు.



# రైతులు రైతు వేదికలను సద్వినియోగపరుచుకోవాలి

*చింతపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేసిన రైతు వేదికలను రైతులు సద్వినియోగపరుచుకోవాలనిఎమ్మెల్యే రవీంద్రకుమార్ పేర్కొన్నారు. గురువారం చింతపల్లి మండలపరిధిలోని మదనాపురం గ్రామంలో ఇటీవలపూర్తి చేసిన రైతు వేదికను, స్మశాన వాటికను, సిసి రోడ్లు, పల్లె ప్రకృతివనం, స్మశాన వాటిక, రైతు వేదికలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం కోసం పెద్దపీట వేసుతుందని రైతులు క్షేమంగా ఉంటేనే రాజ్యం బాగుంటుందని అందుకోసం ముఖ్యమంత్రి కెసిఆర్ రైతాంగసమస్యలను ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ రైతుబంధు, రైతుబీమాలాంటి పథకాలను ప్రవేశపెట్టి రైతులను ఆదుకుంటుందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తూ దేశంలోనే ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ అభివృద్ధిపథకాలు తెలంగాణలో జరుగుతున్నాయన్నారు. నేటి వరకు రూ.195 కోట్లు రైతు బంధురైతులకు అందించడం జరిగిందని, అదేవిధంగా చింతపల్లి మండలంలో 33 మంది రైతులు చనిపోగా రూ.7 కోట్ల 63 లక్షలు రైతుబంధు కూడా రైతులకు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా రైతు భవనాలను ప్రైవేట్‌పనులకు వినియోగించకుండా వ్యవ సాయ రైతుల కోసం మాత్రమే రైతు వేదికలు వినియోగించు కోవాలన్నారు. అదేవిధంగా రైతులు వేసే పంటల కోసం వ్యవసాయశాఖ అధికారులు ఇచ్చే సూచనలు, సలహాలను రైతులు పాటిస్తూ సమావేశాలకు హాజరై రైతు వేదికలో అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్, జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, స్థానిక సర్పంచ్ ఉడుత అఖిల, రైతు వేదిక మండల కన్వీ నర్ వి.సాగర్‌రావు, వ్యవసాయశాఖ ఏడి వీరప్ప, ఏవో రామలింగేశ్వరరావు, ఏఈవో శ్రీలత, మధు, పిఆర్‌డిఈ ఏఈ రామకృష్ణారెడ్డి, ఎంపిడివో శేషు, ఎంపివో వెంకటేశ్వర్లు, దళిత బంధు జిల్లా సభ్యుడు మాసా భాస్కర్, మాల్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ జి.కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, అండేకార్ అశోక్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.



# సోమప్పలో సత్యనారాయణస్వామి వ్రతాలు

*నేరేడుచర్లరూరల్ నవంబర్ 17 ప్రభాతవార్త*

శ్రీభృగు మాలికా సోమప్ప సోమేశ్వర ఆలయంలో ఈనెల 21 కార్తీక మాసం సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు సోమప్ప ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, ఆలయపూజారి శ్రీనివాసశాస్త్రిలు తెలిపారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం వరకు సత్యనారాయణస్వామి వ్రతాలునిర్వహించనున్నట్లు తెలిపారు. వ్రతాల అనంతరం అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. నేరేడుచర్ల మండలంలోని బూర్గులతండా గ్రామపంచాయితీ సమీపంలో మూసీనది ఒడ్డున సోమప్ప దేవాలయంలో పూజలు నిర్వహిస్తారు. సత్యనారాయణస్వామి వ్రతానికి వచ్చే భక్తులు ఎవరి పూజా సామాన్లు వారే తెచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ మేనేజర్ మృత్యుంజయశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



# పోడు భూములపై గ్రామ సభలు

*మఠంపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పోడు భూములు సాగు చేసుకుంటున్న వారి వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని రెవిన్యూ అధికారులకు తెలియజేయడంతో గత కొన్ని రోజులుగా మండల వ్యాప్తంగా పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులను గుర్తించి నివేదిక తయారు చేయడం జరిగింది. అట్టి నివేదికపై మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామపంచాయితీలలో పోడు భూములు సాగు చేసుకుంటున్న వారి వివరాలను అభ్యంతరాలు ఉంటే తెలపాలని గురువారం నుండి మండలంలోని లాలితండా, తుమ్మలతండ గ్రామాలలో ఎంపిడివో అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి ముడావత్ పార్వతి మాట్లాడుతూ పోడు భూములపై ఏమైనా అభ్యంతరాలు అధికారులకు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ఆంజనేయులు, సర్పంచ్‌లు టీక్యానాయక్, ఓడి రమేష్‌నాయక్, ఉపసర్పంచ్‌లు తులసి, బుడియా, కార్యదర్శి ఉమ, గ్రామస్థులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్, రాష్ట్ర నాయకులు కె.వెంకటరెడ్డి

*చింతపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త*

చింతపల్లి మండలపరిధిలోని తీదేడు గ్రామానికి చెందిన రాసిక లింగయ్య, వీరమళ్ల నర్సింహ. మల్లిగాని లక్ష్మమ్మ మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్, రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డిలు అన్నారు. గురువారం తీదేడు గ్రామంలో పర్యటించి మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సంధ్బర్భంగా ఒక్కొక్క కుటుంబానికి రూ.15వేల ఆర్ధిక సహాయం అందజేశారు. ఆర్ధికంగా వెనుకబడిన కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని పేర్కొన్నారు. గ్రామంలో ఒకేసారి మూడు కుటుంబాల నుండి చనిపోవడం విషాదకరమని పలువురు నాయకులు దిగ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట టిఆర్ఎస్‌గ్రామ అధ్యక్షుడు గోవర్ధనాచారి, మర్రు రామారావు, జిల్లా మహిళ శిశుసంక్షేమ శాఖ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని స్వామివారికి నిత్య కళ్యాణం గురువారం కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. అనంతరం స్వామివారి నిత్య కళ్యాణాన్ని అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెనూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో సిరికొండ నవీన్, అర్చకులు కృష్ణమాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, పాల్గొన్నారు.



# అయ్యప్పస్వామి మహా పడిపూజ మహోత్సవం

*నేరేడుచర్లరూరల్ నవంబర్ 17 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండకేంద్రంలో కొణతం కృష్ణారెడ్డి స్థలంలో నేరేడుచర్ల మండల మహాపడి పూజ మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండలకేంద్రంలోని శ్రీహరి హరపుత్ర అయ్యప్పస్వామి దేవస్థానం అవరణలో శ్రీఅయ్యప్పస్వామి మండల పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 12వ తేదీన కోదండ రామాలయం నుండి ఉదయం 8 గంటలకు కలశాలు ఊరేగింపుగా తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. అనంతరం విఘ్నేశ్వరహోమం, అయ్యప్పస్వామి వారి మహా పడిపూజ మహోత్సవం నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# పశువుల సంత ఏర్పాటుకు స్థల పరిశీలన

*మఠంపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త*

మండలకేంద్రంలో పశువుల సంతను నిర్వహించేందుకు గురువారం గ్రామ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి మండలకేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో స్థలాన్ని ఉపసర్పంచ్ జాల కిరణ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా ఉన్న రైతులు పశువుల కొనుగోలు, అమ్మకాలు చేసుకునేందుకు ఇబ్బందులు తలెత్తుతుండటంతో మండల కేంద్రంలో పశువుల సంతను నిర్వహించాలనే ఉద్ధేశ్యంతో రైతు వేదిక వద్ద స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, నేటి నుండి ప్రతి శనివారం పశువుల క్రయ విక్రయాలు జరుగుతాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కొండేటి సుధాకర్‌రెడ్డి, వల్లపుదాసు బాలకృష్ణ, భద్రంరాజు రామారావు, పోతబత్తిని శ్రీనివాస్, శ్రీకాంత్, గోవర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# రఘునాథపురం మండలంగా ప్రకటించాలంటూ బైక్ ర్యాలీ

*రాజాపేట/ యాదగిరిగుట్ట నవంబర్ 17 ప్రభాతవార్త*

రాజపేట మండలం రఘునాథపురం గ్రామాన్ని మండలం గా ప్రకటించాలని కోరుతూ కొనసాగుతున్న రిలే దీక్ష గురువారం నాటికి 100 రోజులు కావడంతో జేఏసీ ఆధ్వర్యంలో 12 గ్రామాలకు చెందిన ప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పొట్టి మరి దీక్షా శిబిరం నుండి బైక్ ర్యాలీ నిర్వహించి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి పాదాల వద్ద పూజలు చేశారు. అక్కడి నుండి ఏడు కిలోమీటర్ల పాటు భారీ పాదయాత్రగా కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు వంటావార్పు నిర్వహించారు సామూహిక భోజనాలు చేశారు .కలెక్టర్ కార్యాలయం ముందు తమ డిమాండ్ ను తెలియజేస్తూ నినాదాలు చేశారు .ఈ సందర్భంగా ప్రత్యేకమైన ఫ్లెక్సీలు కార్డులు ధరించారు. సుమారు 20 కిలోమీటర్ల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో అడుగడుగునా ఏకైక నినాదం రఘునాథపురం మండలం గా ప్రకటించాలంటూఖి ముందుకు సాగారు. న్యాయమైన కోర్కె అయిన రఘునాథపురం మండలం ప్రకటించే వరకు తమ దీక్షలు కొనసాగుతాయని ఈ సందర్భంగా జేఏసీ సభ్యులు తెలిపారు .ఈ కార్యక్రమానికి అన్ని



పార్టీల నాయకులు నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు మద్దతు తెలిపి బాసట నిలిచారు. యదాద్రిబువనగిరి జిల్లా రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం గెజిట్ ను విడుదలచేయలని కోరుతు పరిసరప్రాంత గ్రామాల ప్రజల మద్దతుతో 100 వ రోజున గురువారం పొట్టిమర్రి నుండీ యాదగిరిగుట్ట వరకు బైక్ ర్యాలీ వెళ్ళి యాదగిరిగుట్ లక్మీనర్సి నీహ్మాస్వామి పాదలవద్ద కొబ్బరికాయలుకొట్టి అక్కడినుండి కలెక్టర్ రేట్ కార్యాలయం వరకు పాదయాత్రతో వేళ్ళి జిల్లా ఆడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి కి వినతి పత్రం అందించారు ధర్నాచౌక్ వద్ద రిలేనిరహార దీక్షలో పాల్గొన్నా అన్ని గ్రామాల సర్పంచ్ లు జెడ్.పి.టి సి.లు యం.పి.టి.సి.లు. ఉపసర్పంచ్ లు వార్డుసభ్యులు ప్రజప్రతినిధులు మహిళలు పెద్దఎత్తున పాల్గొని. విజయవంతంగా కొనసాగించరు. మండల ఏర్పాడేవరకు దీక్షలు ఇతర కార్యక్రమలు కొనసాగించి మండలం సాధించలని జె.ఏ.సి. లక్యంగా కార్యక్రమాలను కొనసాగుతాయని తెలిపారు.

# విద్యార్థుల మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధనను మెరుగుపరచాలి

## అకాడమిక్ మానిటరింగ్ అధికారి రామచందర్‌నాయక్

*మాడ్గులపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లో భాషా గణిత సామర్థ్యాలు సాధించడంలో ఉపాధ్యాయులు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగిస్తూ బహుళ తరగతి బోధన నిర్వహిస్తూనే విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రామచంద్రనాయక్ తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాడ్గులపల్లిలో జరిగిన మండల స్థాయి పాఠశాల సముదాయ సమావేశంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యాశాఖ సూచన మేరకు వార్షిక యూనిట్, పీరియడ్ ప్రణాళికలు, బోధనాభ్యసన సామాగ్రి తయారుచేసి వాటికనుగుణంగా పాఠ్యాంశాలను విద్యార్థులు ఇష్టపూర్వకంగా నేర్చుకునేటట్లు వారితో మమేకమై కనీస సామర్థ్యాలు సాధించేటట్లు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని సూచించారు. మండల విద్యాధికారి బాలాజీనాయక్ మాట్లాడుతూ



పాఠ్యపుస్తకంలో అన్ని కృత్యాలను పూర్తి చేసేటట్లు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులు తరగతి పూర్తి అయ్యేనాటికి కనీస అభ్యర్ధన సామర్థ్యాల ను సాధించేటట్లు బోధనను మెరుగుపర్చి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. మండల ఎఫ్ఎల్యెన్ నోడల్ అధికారి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ప్రతిరోజు తరగతి గదిలో తప్పనిసరిగా పీరియడ్ ప్రణాళిక, బోధనాభ్యసన సామగ్రితో కూడిన బోధన చేసి విద్యార్థుల అభ్యసనను మెరుగుపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి, కన్నెకల్ పాఠశాల సముదాయ క్లస్టర్ అధికారులు నర్సింహనాయక్, వెంకటరమణలు ఉపాధ్యాయులకు బోధన గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్‌రెడ్డి, రామచంద్రు, వెంకట్‌రెడ్డి, రవూఫ్, శ్రీనివాస్‌రెడ్డి, కర్నాటి శ్రీనివాస్, శివశంకర్‌రెడ్డి, రామలింగయ్య, గణేష్, కరుణాకర్, అరుణ, పావని, పద్మ, నదీర తబసుమ్, రేణుక, అఖిలాబేగం, స్రవంతి, సరిత, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, సత్తయ్య, సోమయ్య, రాజేశ్వర్‌రెడ్డి, ఆంద్రయ్య, ప్రభాకర్‌రెడ్డి, కల్పన, జ్యోతి, యశోద, రాధ, సైదయ్య, కృష్ణ, వెంకటేశ్వర్లు, గాయత్రి, దేవి, డాటా ఎంట్రీ ఆపరేటర్ నాగాభూషణాచారి, సీఆర్పీలు వెంకన్న, లింగయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలి

*మాడ్గులపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:*

నవంబర్ 21వ తేదీన ప్రపంచ మత్స్యకార దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న మహాసభను విజయవంతం చేయాలని ముదిరాజ్ మహాసభ మాడ్గులపల్లి మండలాధ్యక్షుడు తవిటి సైదులు అన్నారు. ముదిరాజ్ మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షులు వెలుగు రవిముదిరాజ్ ఆదేశాల మేరకు గురువారం మాడ్గులపల్లి మండలంలోని పలు గ్రామాలలో మహాసభ మండల నాయకుల చేతుల మీదుగా గోడపత్రిక కరపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మత్స్యకారుల కోసం అనేక పథకాలు గాని ఉచిత చేప పిల్లల పంపిణీ కాని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి సభ్యత్వం ఇప్పించే దిశగా రాజకీయ విద్య ఉద్యోగ అనేక రకాలుగా ముందుకు పోతుందని హర్షం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు ముదిరాజులకు కావాల్సిన 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి సభ్యత్వం ఇప్పించడం బిసిడి నుండి బిసిఏలోకి మార్చడం 1000కోట్ల బడ్జెట్‌తో మత్స్య కార్పొరేషన్ ఏర్పాటుప చేయడం 3వేల కోట్లతో ఫెడరేషన్ ఏర్పాటు చేసి మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం మరింత తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మద్దె రామకృష్ణ, ముదిరాజ్ ఉపాధ్యాక్షులు తవిటి లక్ష్మణ్, నక్క సైదులుముదిరాజ్, గంగరబోయిన సైదులు, టి.శ్రీను, ఏడుకొండల్, నాగరాజు, శ్రీకాంత , జగదీష్, వంశీ, అనిల్, అర్జున్, శ్రీను, యాదయ్య, లింగయ్య, సతీష్, వెంకన్న, నరేష్, రమేష్, విష్ణు, రాంబాబు తదితర ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.



# కృష్ణ సినిమాలు పాటలంటే ఎంతో ఇష్టం

*రాజాపేట ,నవంబర్ 17 ప్రభాతవార్త*

సుమారు ఐదు దశాబ్దాలకు పైగా సినిమా రంగంలో తనదైన ప్రత్యేక ముద్ర వేసుకొని హీరోగా, దర్శకునిగా, నిర్మాతగా స్టూడియో అధినేతగా రాణించిన కృష్ణ సినిమాలంటే పాటలు అంటే తనకెంతో ఇష్టమని రాజాపేటకు చెందిన గాయకుడు కొత్తకొండ భాస్కర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ హీరో కృష్ణ పాటలలో ఎంతో మంచి భావం, అర్థం ఉంటుందని తాను గాయకునిగా ప్రత్యేకంగా గుర్తింపు తెచ్చుకొని, అనేక చోట్ల ప్రశంసలు అందుకొని, అవార్డులు రావడానికి కారణం కృష్ణ సినిమా పాటల వల్లనేనని అన్నారు . ఈ నెల 15వ తేదీ కృష్ణ మరణించగా అతని సినిమాలోని తనకు గుర్తింపునిచ్చిన పాటలను రోజుకొకటి పాడుతూ యూట్యూబ్, ఫేస్ బుక్ ఇతర చోట్ల అప్ లోడ్ చేస్తూ నివాళులు అర్పించుకుంటూ కొత్తకొండ భాస్కర్ రుణం తీర్చుకుంటున్నారు. కృష్ణ పైన తనకున్న అభిమానాన్ని చాటు కుంటున్నాడు. కొత్తకొండ భాస్కర్ పాడుతున్న పాటలను విన్న అనేకమంది ప్రత్యేకంగా అభినందిస్తూ, కృష్ణ పాటలను గుర్తు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలుపుచున్నారు. మూడు రోజులుగా కొత్తకొండ భాస్కర్ ఖికల చెదిరింది, కథ మారిందిఖి,ఖి రెప్పలు తొడిగి రెపరెపలాడిఖి,ఖి అల్లూరి సీతారామరాజు టైటిల్ సాంగ్ఖి మొదలైన పాటలను పాడారు.

# సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

*ఆలేరు టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణ కేంద్రంలో 8 వార్డు భరత్ నగర్‌లో కుండే బీరుమల్లయ్య 30000/- కు సీఎం సహాయ నిధి చెక్కును కౌన్సిలర్ దాసి నాగలక్ష్మి సంతోష్ అధ్యర్యంలో గురువారం న లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, వార్డు అధ్యక్షులు చింతకింది సిద్దులు,పత్తి వెంకటేష్, పాసికంటి శ్రీనివాస్, ఎండీ ఫయాజ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీత్యాతండాలో శ్రీశ్రీ పబ్బతి ఆంజనేయస్వామి, గాయత్రి మహాయఘ్నం

*మాడ్గులపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:*



మాడ్గులపల్లి మండలం సీత్యాతండాలో గురువారం శ్రీశ్రీ పబ్బతి ఆంజనేయస్వామి గాయత్రి మహాయఘ్నాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, మాడ్గులపల్లి జడ్పీటీసీ పుల్లెంల సైదులు, వేములపల్లి మాజీ జడ్పీటీసీ, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పందిరి శ్రీనివాస్, స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోతు సుధాకర్‌నాయక్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తోపుచర్ల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గడ్డ చంద్రశేఖర్‌రెడ్డి -లక్ష్మి దంపతులతో పాటు ఆంజనేయస్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుర్రారం గ్రామంలో రెండు ఇండ్లలో దొంగతనాలు

*రాజాపేట, ,నవంబర్ 17 ప్రభాతవార్త*

రాజాపేట మండలం కుర్రారం గ్రామంలో రెండు ఇండ్లలో బుధవారం రాత్రి దింగతనాలు జరిగాయి. గురువారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీరాముల నర్సయ్య, గజం రాజయ్య ఇండ్లలో దింగతనాలు జరిగినట్లు చెప్పారు .ఇంటికి తాళాలు వేసి ఇతర గ్రామాలకు వారు వెళ్లగా ఈ సంఘటన జరిగినట్లు చెప్పారు. నరసయ్య ఇంట్లో పదివేల నగదు పావుతులం బంగారం, రాజయ్య ఇంట్లో పదివేల రూపాయల నగదు చోరీకి గురైనట్లు చెప్పారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.